శ్రీ బాల గాయత్రి బ్రాహ్మణ వధూవరుల సమాచార కేంద్రము, విజయవాడ.
ఆర్గనైజర్ : యమ్. ఎన్. వి. సూర్యనారాయణ మూర్తి,
23-36/1-16, అయ్యప్పటవర్స్, GF-1 మెయిన్‌రోడ్డు, శ్రీనగర్, సత్యనారాయణపురం, విజయవాడ.
ప్రతీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు
మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు
వధూవరుల సమాచారము కొరకు సంప్రదించగలరు.
98490 15042

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

2022
స్వచ్ఛ బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక
తేది: 3-7-2022, ఆదివారం
మధ్యాహ్నం 2 గం. నుండి 5 గం. వరకు
వేదిక: జనహిత మ్యాట్రిమోనీ,
విశాఖ సమాచారమ్ బిల్డింగ్, పిఠాపురం కోలనీ, హోటల్ వి.జి. గ్రాండ్ పక్కన, విశాఖపట్నం-530003
పురోహితులు, ద్వితీయ సంబంధాల ప్రత్యేక వివాహ పరిచయ వేదిక.
రిజిస్ట్రేషన్ కొరకు
సెల్: 8247526179, 8075412283, 7382962196

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 233 విశాఖపట్నం, 3 జూలై 2022 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00
Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

## మేము రాజ్యాంగ బద్ధులము

### రాజకీయాలకు అతీతం



భారత్ లో రాజకీయ పార్టీల నుంచి నిత్యంవినిపించే జవాబుదారీతనం డిమాండ్ పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఇవాళ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్వీ రమణ.. భారత్ లో రాజకీయ పార్టీల డిమాండ్లపై స్పందించారు.

ప్రభుత్వ చర్యలకు న్యాయపరమైన ఆమోదం లభిస్తుందని పాలక పక్షాలు విశ్వసిస్తున్నాయని జస్టిస్ ఎన్వీ రమణ తెలిపారు. ప్రతిపక్షాలు తమ కారణాల్ని సమర్థించాలని భావిస్తున్నాయని, అయితే న్యాయవ్యవస్థ రాజ్యాంగానికి మాత్రమే జవాబుదారీ అని భారత ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ అన్నారు. రాజ్యాంగం ప్రతి సంస్థకు కేటాయించిన పాత్రలను పూర్తిగా మెచ్చుకోవడం దేశం ఇంకా నేర్చుకోలేదన్నారు.

"మేము ఈ సంవత్సరం స్వాతంత్ర్యం సాధించిన 75 వ సంవత్సరాన్ని జరుపుకుంటున్నప్పుడు మన రిపబ్లిక్ 72 సంవత్సరాలు నిండినందున, ప్రతి సంస్థకు రాజ్యాంగం ద్వారా కేటాయించిన పాత్రలు మరియు బాధ్యతలను పూర్తిగా అభినందించడం ఇంకా నేర్చుకోలేదని భావిస్తున్నాను. ప్రతి ప్రభుత్వ చర్య న్యాయపరమైన ఆమోదానికి అర్హమైనది అని అధికారంలో ఉన్న పార్టీ విశ్వసిస్తుంది. ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు న్యాయవ్యవస్థ తమ రాజకీయ స్థానాలు మరియు కారణాలను ముందుకు తీసుకువెళతాయని ఆశిస్తున్నాయి, "అని సీజేఐ అన్నారు, "రాజ్యాంగం మరియు ప్రజాస్వామ్య సంస్థల పనితీరు గురించి ప్రజలలో సరైన అవగాహన లేనప్పుడు అన్ని రంగుల యొక్క ఈ లోపభూయిష్ట ఆలోచన అభివృద్ధి చెందుతుంది" అని

(మిగతా 2లో)

## గిరిప్రదక్షిణకు భద్రతాపరమైన ఏర్పాట్లు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భక్తులకు అసౌకర్యం కలుగకుండా గిరిప్రదక్షన ఏర్పాట్లు గా వించాలని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున సింహాచలం ఇఓ సూర్యకళ ను ఆదేశించారు. ఈ నెల 12వతేదీన జరుగబోయే గిరిప్రదక్షన పై జిల్లా కలెక్టర్, జివియంసి కమిషనర్ తో కలిసి కలక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన వివిధ శాఖల కోఆర్డినేషన్ సమావేశంలో పలు అంశాలపై చర్చించి పలు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరి ప్రదక్షిణ కు వచ్చే భక్తుల కు మార్గంలో రోడ్ల దగ్గర టెంట్లు వేసి వారికి నీడగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా కార్యక్రమం చక్కగా జరిగేలా ఏర్పాట్లు ఉండాలని స్పష్టం చేశారు. 35కిలో మీటర్లు నడక మార్గం ఉంటుందని, ఈ మార్గంలో భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలుగకుండా చూడాలని, అందు బాటులో మొబైల్ బయో టాయిలెట్లు ఉండాలని, వాటిని శుభ్రం చేసే సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. సాధారణ భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. జివియంసి సిబ్బందికి ఐడి కార్డులు జారీ చేయాలని, ఎవరు ఎక్కడ విధులు నిర్వహిస్తారో ముందు గానే ఆదేశాలు జారీ చేయాలన్నారు. ప్రతి కిలో మీటర్ కు ఒక స్టాల్ ఏర్పాటు చేసి అందులో మంచినీరు, కుర్చీలు, మొబైల్ బయో టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు.

వర్షం వచ్చే సూచనలు అధికంగా ఉన్నందున వాటర్ ప్రూఫ్ టెంట్లను ఉపయోగించాలన్నారు. సాధారణ భక్తులకు దర్శనం నిరంతరం గావించాలన్నారు. ఎన్ని వాహనాలు వస్తాయో అంచనా వేసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్ పై పోలీసులు, దేవాదాయ శాఖ సిబ్బంది సం యుక్తంగా పరిశీలించి అంచనా వేయా లని ఎసిపిని ఆదేశించారు. సరిపడ బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ ఆర్ ఎం ను ఆదేశించారు. పోలీసు, దేవస్థానం, ఆర్టీసీ కో ఆర్డినేషన్ చేసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండాలని ఎపిఇపిడిసియల్ అధికారులకు సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి మందులు అందుబాటులో ఉం చాలని ఆదేశించారు. జివిఎంసి అధి కారులు ఎప్పటికప్పుడు దేవస్థానం వారితో వివిధ అంశాలపై సమన్వ యం చేసుకోవాలని ఆదేశించారు. నడక మార్గంలో తాగునీరు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ కు జివిఎంసి అధికారులు తెలిపారు.

డిసిపి సుమిత్ సునీల్ మాట్లా డుతూ భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరగుతుందన్నారు. రోడ్లు పై వెళ్లే వాహనాలకు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటునామన్నారు. జాయింట్ కమిటీ తనిఖీలు నిర్వహించి అవసరమైన ప్రదేశాల్లో రోడ్లు, లైట్లు మరమ్మత్తులు చేపట్టాలన్నారు.

గిరిప్రదక్షన ఏర్పాట్ల పై ఇ ఓ సూర్యకళ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదిన జరగబోయే గిరిప్రదక్షనాలకు అధిక సంఖ్యలో

(మిగతా 2లో)

## సోమవారం భీమవరానికి ప్రధాని



అమరావతి: ఈ నెల నాలుగో తేదీన ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్ర పర్యటన కేవలం 2-3 గంటలు ఉంటుందని బీజేపీ రాష్ట్ర వర్గాలు వెల్లడించాయి. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా.. స్వాతంత్ర్య పోరాట విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి నేపథ్యంలో పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరిగే కార్యక్రమాల్లో ప్రధాని పాల్గొంటారు. సాంస్కృతిక పర్యాటక శాఖ ఏర్పాటు చేసే అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ప్రధాని ఆవిష్కరించి, అనంతరం జరిగే బహిరంగసభలో పాల్గొననున్నారు.ఇది పూర్తిగా అధికారిక కార్యక్రమమని, రాష్ట్ర బీజేపీ ముఖ్య నేతలతోను ప్రధాని ఎయిర్‌పోర్టులోనే కొద్దిసేపు ముచ్చటించే అవకాశమే ఉంటుందని బీజేపీ వర్గాలు తెలిపాయి. ప్రధాని పర్యటనకు సంబంధించి మినిట్ టు మినిట్ కార్యక్రమ వివరాలు అధికారికంగా ఖరారు కావాల్సి ఉంది. ఇప్పటికి ఆ పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకుల వద్ద ఉన్న ప్రాథమిక సమాచారం మేరకు.. బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వస్తున్న మోదీ.. సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి 10. 10.40 గంటల మధ్య గన్నవరం ఎయిర్‌పోర్టుకు వస్తారు. ఎయిర్‌పోర్టులో ప్రధానికి స్వాగతం పలికే కార్యక్రమంలో గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, పలువురు మంత్రులు, అధికారులు, కొద్దిమంది బీజేపీ నాయకులు పాల్గొంటారు. తర్వాత ప్రధాని, ముఖ్యమంత్రి కలిసి ప్రత్యేక హెలికాప్టర్‌లో గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి భీమవరం చేరుకుంటారు. అల్లూరి విగ్రహావిష్కరణ అనంతరం బహిరంగసభలో ప్రధాని దాదాపు 50 నిమిషాలపాటు ప్రసంగించే అవకాశం

(మిగతా 2లో)

## డెంగ్యూపై అప్రమత్తంగా ఉండండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): డెంగ్యూ నివారణ చర్యలు చేపట్టాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ జివిఎంసి మలేరియా అధికారులను ఆదేశించారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 4వ జోన్, 32, 33వ వార్డులలో అల్లిపురం మార్కెట్, జైల్ రోడ్, ఆర్కె బీచ్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డెంగ్యూ నివారణకు మలేరియా సిబ్బంది, సచివాలయ కార్యదర్శులతో కలసి డెంగ్యూ పై అవగాహన ప్రజలకు కల్పించాలని, ప్రస్తుతం ఈ రెండు నెలల పాటు సీజనల్ వ్యాధులు ప్రబలె అవకాసం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండి, కేసులు వచ్చిన ప్రాంతంలో ఒక కిలోమీటర్ పరిధిలో ఫొగ్గింగ్, యాంటీ లార్వా మందులు పిచికారి చేయాలని, కేసులు వచ్చిన పరిసరాలలో ప్రజలను అప్రమత్తం చేసి వారికి మలేరియా, డెంగ్యూ నివారణ కొరకు కిటికీలను సాయంత్రం పూట మూసి ఉంచాలని లేదా కిటికీలకు, ఇంట్లోను దోమతెరలు ఉపయోగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. కాలువలలో వ్యర్థాలు ఎప్పటికప్పుడు తొలగించి, నీరు నిల్వలేకుండా చూడాలని చెత్త అధికంగా వేసే ప్రదేశాలను గుర్తించి, చెత్త ఎవ్వరూ వేయకుండా నిరోధించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. ఏ ప్రాంత పారిశుధ్య కార్మికులు రోడ్లు శుభ్రం చేస్తున్నారో, వారే రోడ్లు మార్జిన్, రోడ్డు మధ్యలో ఉన్న చెత్తను ఏరివేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాదులపైన, పారిశుధ్యంపైన ఎప్పటికప్పుడు చెత్త తరలించే వాహనాలకు ఉన్న మైకుల ద్వారా ప్రచారం చేయాలని ఆదేశించారు. వార్డులో ప్రతి రోజు సేకరించిన చెత్త వాహనాలను డంపింగ్ యార్డుకు తరలించాలని లేని యెడల దుర్గంధం ఏర్పడి అక్కడ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శులు వార్డులో ప్రతి దుకాణదారులకు నిషేదిత ప్లాస్టిక్ ను అమ్మడం గాని, వినియోగిస్తుండడం గాని చేసిన యెడల వారి నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని, ఆ రోజు ఇంట్లో ఉన్న ప్రతి

(మిగతా 2లో)

## మళ్ళీ పెరిగిన కరోనా కొత్తకేసులు



భారతదేశంలో కరోనా కేసులు క్రమేపీ పెరుగుతున్నాయి. భారతదేశంలో గత 24 గంటల్లో 17,092 కొత్త కరోనావైరస్ కేసులు నమోదయ్యాయి, అలాగే కరోనా మహమ్మారి కారణంగా 29 మంది మరణించారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శనివారం (జూలై 2) పంచుకున్న డేటా ప్రకారం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తుంది.

గత 24 గంటల్లో దేశంలో మొత్తం 14,684 మంది కరోనా మహమ్మారి బారినుండి కోలుకున్నారు. దీంతో మొత్తం రికవరీ రేటు దాదాపు 98.54 శాతానికి చేరుకుంది. మొత్తం రికవరీ డేటా 4,28,51,590కి చేరుకుంది. ప్రస్తుతం భారతదేశంలో మొత్తం కోవిడ్-19 యాక్టివ్ కేసులు 1,09,568కి పెరిగాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ఈరోజు వెల్లడించింది. నిన్న నమోదైన యాక్టివ్ కేసులు 1,07,189 కాగా తాజాగా, దాదాపు రెండు వేలకు పైగా యాక్టివ్ కేసులు పెరిగాయి.

క్రియాశీల కేసులలో భారీ జంప్ ప్రస్తుతం ఆందోళన కలిగిస్తోంది. నిన్న ఒక్కరోజే 2,379 కేసులు పెరిగాయి. మొత్తం ఇన్ఫెక్షన్‌లలో యాక్టివ్ కేసులు 0.25 శాతం ఉన్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇదిలా ఉంటే దేశంలో మొత్తం మరణాల సంఖ్య 5,25,168కి చేరింది. జూలై 2న రోజువారీ సానుకూలత రేటు 4.14 శాతంగా నమోదైంది. ఇదిలా ఉంటే కేరళ రాష్ట్రంలో 3,599 కేసులు , మహారాష్ట్ర 3,249 కరోనా కొత్త కేసులు, తమిళనాడు 2,385 కేసులు , కర్ణాటక 1,073 కేసులతో కలిపి గత 24 గంటల్లో 10,360 తాజా కేసులు నమోదయ్యాయి. 60% కంటే ఎక్కువ ఇన్‌ఫెక్షను ఈ రాష్ట్రాలలోనే

(మిగతా 2లో)

## మాతృ మరణాలపై పాడేరులో సమీక్ష



పాడేరు, (విశాఖ సమాచారమ్): జిల్లాలో మాతృ మరణాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మాతృ మరణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేయాలని గ్రామ స్థాయి నుండి వైద్య సేవలు బలోపేతం ఆదేశించారు . గర్భం దాల్చిన మొదటి నెలలో గుర్తించి గర్భవతుల రిజిస్ట్రేషన్ చేయాలన్నారు . ప్రతీ నెలా అల్ట్రా సౌండ్ స్కానింగ్ చేసి గర్భతుల ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా వైద్య సేవలు అందించాలని సూచించారు . అంగన్వాడీలలో గర్భవతులను తప్పని సరిగా నమోదు చేయాలన్నారు . గర్భవతుల పూర్వపు ఆరోగ్య పరిస్థిలను నమోదు చేయాలన్నారు . అంగన్వాడీలలో సక్రమంగా పోషకాహారం అందించి రక్తహీనత , హైరిస్కు లాంటి సమస్యలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మెరుగైన వైద్య సేవలు అందించాన్నారు . ప్రసవానికి వారం రోజులు ముందుగా ఆసుపత్రిలో చేర్పించి సుఖ ప్రసవం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు . గ్రామంలోని గర్భవతులపై ఆశ

(మిగతా 2లో)

## ఐటీడీఏ నిధులపై బీజేపీ నేతల అసంతృప్తి



పాడేరు, (విశాఖ సమాచారమ్): నిధులు లేని పాలకవర్గ సమావేశం తో అల్లూరి సీతారామరాజు జిల్లా కి ఒరిగేది ఏమీ లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు అన్నారు శనివారం పాడేరు అల్లూరి సీతా రామరాజు జిల్లా, పాడేరు బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మాట్లాడుతూ నిధులు లేని ఐ టి డి ఎ పాలక వర్గ సమావేశం వలన గిరిజన ప్రాంత ప్రజలకు ఒరిగిందేమిలేదు అని, గతం లో చర్చించిన సమస్య ల పరిస్కారం ఎంత వరకు జరిగింది అని స్థానిక ప్రజాప్రతినిధులను ప్రశ్నించారు,విద్య, ఉద్యోగ, ఉపాధి వంటి విషయాలపై చర్చిస్తున్నారు, తప్పితే వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల చర్యలు

(మిగతా 2లో)

## మేయర్‌చే పట్టాల పంపిణీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గూడు లేని నిరుపేదలకు గూడు కల్పించడమే ప్రభుత్వ బాధ్యత నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. బుధవారం ఆమె పశ్చిమ నియోజకవర్గం కోరమండల్ గేట్ వద్ద అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై భీమిలి ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మళ్ల విజయప్రసాద్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, వార్డ్ కార్పొరేటర్ పి. వి. సురేష్, పశ్చిమ నియోజకవర్గ కార్పొరేటర్లు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆనాడు పాదయాత్రలో పేదల కష్టాలు బాధలు విని ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా నేడు ఇల్లు లేని నిరుపేదలకు సుమారు 16 వేల మందికి పైగా

(మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

### మేము రాజ్యాంగ బద్ధులము

అన్నారు. "ఇది సాధారణ ప్రజలలో తీవ్రంగా ప్రచారం చేయబడిన అజ్ఞానమని చీఫ్ జస్టిస్ అన్నారు.ఇది ఏకైక స్వతంత్ర అవయవాన్ని నాశనం చేయడమే లక్ష్యంగా ఉన్న అటువంటి శక్తులకు సహాయం చేయడానికి వస్తోందన్నారు. అంటే, న్యాయవ్యవస్థ అని తెలిపారు. మేము రాజ్యాంగం., రాజ్యాంగానికి మాత్రమే జవాబుదారీగా ఉన్నామని ఆయన మరోసారి గుర్తుచేశారు.

### గిరిప్రదక్షిణకు భద్రతాపరమైన ఏర్పాట్లు

భక్తులు వస్తారన్నారు. మొదటిగా తొలిపవంచా దగ్గర నుంచి మొదలు పెట్టి పాదయాత్ర మొత్తం 35కిమీ. మేర గిరిప్రదక్షన జరుగుతుందన్నారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులు లేకుండా దర్శనం అనంతరం వారిని ఉచిత బస్సులులో కొంద దిగువకు తరలించడం జరుగుతుందన్నారు. భక్తులకు ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా మార్గమధ్యలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేస్తామన్నారు.

బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గిరి ప్రదక్షిణ సమయము లో భక్తులు ఏయే ప్రాంతాల్లో ప్రధానముగా సమస్యలు ఎదుర్కొంటున్నది తెలియజేశారు. ప్రధానంగా హనుమంతవాక , వెంకోజిపాలెం ప్రాంతాల్లో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించుకోవాల్సి ఉందని వివరించారు. గిరి ప్రదక్షిణ ఉత్సవానికి లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రధానంగా మంచినీరు, పారిశుధ్యం, వీధిదీపాలు కు సంబంధించి అధికముగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. దేవస్థానం బోర్డు సభ్యులు పలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, జీవియంసి కమీషనర్ లక్ష్మీషా, ఆలయ స్థానాచార్యులు టి.రాజగోపాల్, డిప్యూటీ కమిషనర్ సుజాత, సహాయ కార్యనిర్వహణాధికారులు తిరుమలేశ్వరరావు, పాలకమండలి సభ్యులు పోలీసు అధికారులు, రెవిన్యూ, ఎక్సైజ్, అగ్నిమాపక శాఖ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### సోమవారం భీమవరానికి ప్రధాని

ఉందని బీజేపీ రాష్ట్ర ముఖ్య నేతలు వెల్లడించారు. ఆ సభలో ప్రధానితోపాటు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాత్రమే ప్రసంగించే అవకాశం ఉందని తెలిపారు. దాదాపు రెండుగంటల పాటు ప్రధాని భీమవరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం తిరిగి గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుని, అక్కడ నుంచి ఢిల్లీ వెళతారని చెప్పారు.

### డెంగ్యూపై అప్రమత్తంగా ఉండండి

నీటి తొట్టెలను ఖాళీ చేసి, ఆరిన పిదప మరల వాటిని వినియోగించాలని, పరిసరాలు పొడిగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి రోజు ఎంత మంది సిబ్బంది విధులకు హాజరు అవుతున్నారో వివరాలను అడిగితెలుసుకున్నారు.

అనంతరం ఆర్కే బీచ్ రోడ్డులో పారిశుధ్య పనులను పరిశీలించి, బీచ్ రహదారి పైన వ్యర్థాలను రాత్రి పారిశుధ్య కార్మికులచే శుభ్రం చేయించాలని, పెంపుడు కుక్కల యజమానులు, వారి కుక్కలను వాకింగ్ కు తీసుకొచ్చినందు వలన అవి రోడ్లపై మల మూత్రాలు విసర్జిస్తున్నందున వాకర్సుకు ఇబ్బంది గా ఉంటున్నందున పెంపుడు కుక్కలను బహిరంగంగా రోడ్లపైకి తీసుకు రావద్దని సూచించారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, నాలుగవ జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఎసిపి వెంకటేశ్వర రావు, ఎఎంఓహెచ్ డాక్టర్ కిషోర్, డి.ఇ. వీరయ్య, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

### మళ్ళీ పెరిగిన కరోనా కొత్తకేసులు

నమోదయ్యాయి. మరోవైపు దేశ రాజధాని ఢిల్లీలో 831 కేసులు నమోదయ్యాయి.

మహారాష్ట్రలో 3,249 తాజా కరోనావైరస్ కేసులు నమోదయ్యాయి. రాష్ట్రంలో మరో నాలుగు మరణాలు సంభవించాయని రాష్ట్ర ఆరోగ్య శాఖ తెలిపింది. ప్రస్తుతం మహారాష్ట్రలో మొత్తం కోవిడ్-19 సంఖ్య 79,79,363కి పెరిగిందని, మరణాల సంఖ్య 1,47,929కి పెరిగిందని ఆరోగ్య శాఖ బులెటిన్‌లో తెలిపింది. గురువారం రాష్ట్రంలో 3,640 కేసులు నమోదు కాగా, మూడు మరణాలు నమోదయ్యాయి. గత 24 గంటల్లో 4,189 మంది రోగులు కరోనా నుండి కోలుకున్నారని పేర్కొంది. ప్రస్తుతం 23,996 క్రియాశీల కేసులు మహారాష్ట్రలో ఉన్నట్టుగా తెలిపింది.

### మాతృ మరణాలపై పాడేరులో సమీక్ష

వరలకు పూర్తి అంగాహన ఉండాలని చెప్పారు . ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా . బి . సుజాత , అదనపు జిల్లా వైద్యాధికారి డా . లీలా ప్రసాద్ , జిల్లా క్షయ నివారణాధికారి డా . టి . విశ్వేశ్వర నాయుడు , జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డా . శంకర ప్రసాద్ , డి ఐ ఓ డా.ప్రభావతి , పి ఓ డిటిటి డా . భారతి రంపచోడవరం అదనపు జిల్లా వైద్యాధికారి డా . అనూష , ఉప్ప , మినుములూరు , ధారకొండ , దుప్పులపాలెం , గన్నవరం పిహెచ్సీల వైద్యాధికారులు , హెల్త్ సూపర్ వైజర్లు , ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు .

### మేయర్‌చే పట్టాల పంపిణీ

ఇళ్ళ పట్టాలను పంపిణీ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని కుయుక్తులు పన్నినా చివరికి న్యాయమే గెలిచిందని అందువల్లనే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని, ఇంకా ఎవరైనా అర్హత ఉండి ఇల్లు లేని ఎడల వెంటనే దరఖాస్తు చేయాలని త్వరలో వారికి కూడా ఇల్లు కేటాయిస్తామని తెలిపారు. అనంతరం వేదిక అలంకరిం చిన వక్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

## "స్వచ్ఛ విశాఖ" అంబాసిడర్ గా ఆర్. పి. పట్నాయక్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ గా ప్రముఖులు, సినీ నేపథ్య గాయకులు, సంగీత దర్శకులు, చిత్ర దర్శకులు అయిన శ్రీ ఆర్.పి. పట్నాయక్ ను నామినేట్ చేయడమైనదని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ తెలిపారు. శనివారం నగరానికి వచ్చిన ఆర్. పి. పట్నాయక్ జివిఎంసి నందు కమిషనర్ ఛాంబర్లో కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో 2022, జూన్-5వ తేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు నిషేధించడమైనదని, వాటికి బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను, వస్త్ర సంచులను వినియోగించాలని, ప్రజలలో అవగాహన కార్యక్రామాలు నిరంతరం జివిఎంసి యంత్రాంగం చేపడుతూనే వుందని ఆర్.పి. పట్నాయక్ కు తెలిపారు. ఇప్పటికే నగర ప్రజలలో చాలావరకు మార్పువచ్చిందని, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు మానివేసి వస్త్ర సంచులను ఉపయోగిస్తున్నారన్నారు. జూలై, 1వ తేదీ నుండి దేశమంతా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు నిషేధించడమైనదన్నారు. ప్రజలు ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగానికి అలవాటు పడుతున్నా రన్నారు. ప్రజలందరికీ వస్త్ర సంచుల సరఫరా చేసే కార్యక్రమం జివిఎంసి చేపట్టిందన్నారు. ఈ విషయమై మీ సందేశాల ద్వారా, సందేశాత్మక గీతాల ద్వారా అవగాహన కొరకు విశాఖ నగర ప్రజలను ప్రభావితం చేయాలని కమిషనర్ వారిని కోరారు. జివిఎంసి స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ గా మీ సేవలు, సందేశాలు అందించాలని కోరుతూ "స్వచ్ఛ విశాఖ అంబాసిడర్" గా నామినేట్ చేసిన పత్రాన్ని ఆర్. పి. పట్నాయక్ కు కమిషనర్ అందించారు. అనంతరం దుశ్శాలువాతో, జ్ఞాపికతో ఆర్. పి. పట్నాయక్ ను కమిషనర్ సత్కరించారు.

అనంతరం ఆర్. పి. పట్నాయక్ మాట్లాడుతూ ఈ విశాఖ నగరానికి సేవ చేసే భాగ్యం కల్పించినందుకు, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ గా నన్ను జివిఎంసి నామినేట్ చేసినందుకు తనకు చాలా ఆనందంగా వుందంటూ కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విశాఖ నగరానికి ఎప్పుడూ, ఎటువంటి సేవలు చేయటానికైనా తను సిద్ధంగా ఉన్నానన్నారు. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్లాస్టిక్ నిషేధించడం ఒక గొప్ప పరిణామమన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ తోనే జీవితం గడుపుతున్న ఈ రోజులలో ప్రత్యామ్నాయ వస్తువులను వినియగించడానికి ప్రజలకు అవగాహన పరుస్తున్న జివిఎంసి కృషి ఎంతో ప్రశంసించదగినదన్నారు. విశాఖ నగర ప్రజలు నగర అభివృద్ధికి సహకరించడంలో ఎప్పుడూ ముందే ఉంటారన్నారు. ఆ దిశలోనే పరిశుభ్ర నగరాల జాబితాలో విశాఖ నగరం దేశంలో మెరుగైన స్థానం పొందుతూనే ఉందన్నారు. ప్రజల అవగాహన కొరకు త్వరలోనే "ప్లాస్టిక్ నిషేధం ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగం" పై సందేశాత్మకమైన గీతాన్ని ఆలపిస్తానన్నారు. అనంతరం నేను సైతం విశాఖ నగరానికి సహకారం అందిస్తానంటు "ఐ సపోర్ట్ వైజాగ్" ప్లకార్డును ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎస్.ఎస్. వర్మ, వై. శ్రీనివాస రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెవిఎస్ఎల్జి శాస్త్రి, సిసిపి ఎ. ప్రభాకర రావు, పిఆర్‌ఓ బి.వి. రమణ, సెక్రటరి ఫణిరాం, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ నుండి విశిష్ట పౌర పురస్కారం అందుకున్న దిలీప్ పాత్రో



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమాజానికి మా సంస్థ సేవలకు గుర్తింపుగా రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ వారు ఇటీవల సంస్థ అధిపతి దిలీప్ పాత్రోకి విశిష్ట పౌర పురస్కారాన్ని అందించడం జరిగింది. గతంలో దిలీప్ పాత్రో కూడా 2016 సంవత్సరంలో రోటరీ ఇంటర్నేషనల్ వొకేషనల్ ఎక్సిలేన్సు అవార్డు లభించింది. 2015న చెన్నైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ డైరెక్టర్ భాస్కర్ రామమూర్తి ద్వారా ఉత్తమ సామాజిక వేత్తగా ఫెలోషిప్ అవార్డును అందుకున్నారు. దిలీప్ పాత్రో రాష్ట్ర రోడ్డు భద్రతా మండలి మొట్టమొదటి నామినేటెడ్ సభ్యుడు మరియు జిల్లా రోడ్డు భద్రతా మండలి ఆంధ్రప్రదేశ్ ఎంపిక చేయబడిన నాన్-అఫీషియల్ కో-ఆప్టెడ్ సభ్యుడు, జాతీయ రహదారి భద్రతా మండలి రోడ్డు రవాణా , రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం. దిలీప్ పాత్రో 2007లో రోడ్డు ప్రమాద బాధితుల బృందంచే "ది ఎబిలిటీ పీపుల్" అనే స్వచ్ఛంద సంస్థను విశాఖపట్నంలో ప్రారంభించి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఉన్నవారికి పునరావాసం కల్పించడానికి ప్రారంభించాడు. వెన్నెముక గాయాల బారిన పడుతున్న వారి పునరావాసం కోసం మేము గత 15 సంవత్సరాలుగా సమాజానికి అందిస్తున్న సేవలు అంద చేస్తున్నాము మరియు పాఠశాల పిల్లలకు, కళాశాల విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహనతో సహా బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి కూడా మేము సహాయం అందిస్తున్నాము. మేము 4278 మంది లబ్ధిదారుల కోసం ప్రత్యేక అవసరాలు కలిగిన పెద్దలు, పిల్లలకు వీల్‌చైర్లు, సహాయక పరికరాలు, అభివృద్ధి కారక సహాయాలను అందించాము, సంఘం లో ఉన్న దివ్యాంగుల జీవితాలపై కొలవదగిన మరియు స్థిరమైన ప్రభావాన్ని సృష్టించడానికి మేము కృషి చేస్తున్నాము మరియు ఇతర అంగవైకల్య పరిస్థితులతో ప్రభావితమైన వారికి సాధ్యమయ్యే అన్ని పునరావాస మద్దతును కూడా అందిస్తుంది. ఎబిలిటీ పీపుల్ పేదలకు సరసమైన/ఉచిత సేవలను అందించడానికి విశాఖపట్నంలోని జివిఎమ్ సి వారి సహకారంతో వెన్నుపూస గాయాలు మరియు ఇతర ఆర్థోపెడిక్ వైకల్యాలున్న వ్యక్తుల కోసం ఎబిలిటీ రీహాబిలిటేషన్ సంస్థ పని చేస్తున్నది.

## మెరీనో లామినేట్స్ నూతన ఆవిష్కరణలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రఖ్యాత మెరీనో లామినేట్స్ సంస్థ శనివారం మాస్టర్ పీస్ -2022 పేరుతో నూతన కేటలాగ్ విడుదలచేసింది. సెంట్రల్ విలేజ్ భోగాపురంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్ ల సమావేశంలో ఈ కేటలాగ్ విడుదలచేశారు.ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్టానికి సూపర్ స్టాకిస్టైన విశాఖ శ్రీజి లామినేట్స్ కార్యాలయంలో మెరీనో లామినేట్స్ దక్షిణ రాష్ట్రాల ఏఎస్ఎమ్ రితీష్ కొఠారి,ఆంధ్ర ప్రదేశ్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్, శ్రీజి లామినేట్స్ యజమానులు బిష్ణు ప్రసాద్ అగర్వాల్,రాజ్ కుమార్ అగర్వాల్ లు నూతన కేటలాగ్ ను మీడియా ముందు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎస్ఎమ్ రితీష్ కొఠారి మాట్లాడుతూ వినియోగదారులను ఆకట్టుకునేలా ఎనభై ఎనిమిది ఆకర్షణీయమైన నూతన షేడ్ లతో కూడిన కేటలాగ్ ఆవిష్కరించామన్నారు. దాదాపు ఏభై సంవత్సరాలుగా ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది వినియోగదారులను ఆకట్టుకున్న తమ సంస్థనుంచి మరిన్ని ఆకర్షణీయమైన రంగులలో నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటుధరల్లో అందిస్తున్నా మన్నారు. బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో తమ ఉత్పత్తులకు విశేష ఆదరణ లభిస్తోందన్నారు.వినియోగదారులకు అట్టుకునేలా తమ సేవలు అందిస్తున్నామన్నారు.శ్రీజి లామినేట్స్ యజమానులు బిష్ణు ప్రసాద్ అగర్వాల్,రాజ్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ నాణ్యమైన మెరీనో లామినేట్స్ ఉత్పత్తులను తమ సంస్థ ద్వారా పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు.మాస్టర్ పీస్ -2022 పేరుతో ఆవిష్కారించిన నూతన కేటలాగ్ లో ప్రతిపాదించిన నూతన రంగుల ద్వారా వినియోగదారులకు మెరీనో లామినేట్స్ మరింత చేరువవుతుందన్నారు.

## (మొదటి పేజీ తరువాయి)

### ఐటీడీఏ నిధులపై బీజేపీ నేతల అసంతృప్తి

సూన్యం అని, అధికార పార్టీ లో అధికంగా గిరిజన ప్రజా ప్రతినిధులే ఉన్నప్పటికీ గిరిజన ప్రాంతానికి నిధులు తెప్పించే పనిలో విఫలం అయ్యారాని,రోజు రోజుకు మన్యం లో సమస్య లు పెరుగుతున్నాయి తప్ప, తరగటం లేదన్నారు, కేంద్రం ఐ టి డి ఏ కు ఇస్తున్నా నిధులు దేనికి ఖర్చు పెడుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం స్థానిక అధికార పార్టీ నేతలకు, ఐ టీ డి ఏ చైర్మన్ కు ఉందన్నారు,ఐ టి డి ఏ పాలక వర్గ సమావేశం సంబంధిత రాష్ట్ర మంత్రులు పాల్గొని సమీక్షా చెయ్యాల్సివున్న, స్థానిక ఏం పి, ఏం ఎల్ ఏ, జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులతో తూతు మంత్రం గా సమీక్షా నిర్వహించి మమ అని పించడం సిగ్గుచేటు అన్నారు,అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ మాట్లాడుతూ ఎస్ ఎస్ ఎఫ్ డి సి, ట్రైకర్ రుణాలు గత మూడు సంవత్సరాలనుండి రాష్ట్ర ప్రభుత్వం ఎవరికి ఇవ్వటం లేదని, చాలా మంది నిరుద్యోగ యువత చిన్న, కుటిరా పరిశ్రమలు పెట్టుకోవటానికి ఈ రుణాలు ఎంతో ప్రయోజనకరం కాని, ఈ రుణాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విముకత చూపిస్తుందని అన్నారు, ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం నిద్రవస్థ నుంచి మేల్కొని యువత కు ఉపాధి కల్పించేందుకు రుణాలు మంజూరు చెయ్యాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, సీనియర్ నాయకులు పెనుమాక రవికుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండ బాబు, యువ నాయకులు పాంగి మోహన్ రావు, ట్రేడ్స్ జిల్లా కన్వీనర్ వాడపల్లి అబ్బులు, మారి బాబు, తదితరులు పాల్గొన్నారు.

### పంచాంగం

ఆదివారం 3-7-2022
శుభకృత్ నామ సంవత్సరము
గ్రీష్మ ఋతువు దక్షిణాయనం
ఆషాఢ మాసం

తిథి : శు. చవితి సా. 05.25
నక్షత్రం : ఆశ్లేష ఉ. 06.29
వర్జ్యం : సా. 07.35 ల 09.19




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.
సెల్ : 9440537607


### ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి 10 కోట్లు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణకు రూ.10 కోట్లు అంచనా వ్యయంతో పనులు చేపట్టడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా తెలిపారు. కలెక్టర్.. జిల్లా మత్స్య శాఖ, ఏపీ మారిటైం బోర్డు, సీపోర్టు తదితర అధికారులతో కలిసి శనివారం కాకినాడ గ్రామీణం హార్బర్ పేట వద్ద ఉన్న ఫిషింగ్ హార్బర్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రీయ కృషి వికాస యోజన క్రింద రూ.10కోట్ల అంచనా వ్యయంతో కాకినాడ ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. మత్స్య శాఖ, ఏపీ మారిటైం బోర్డు అధికారులు మత్స్యకారులతో చర్చించి ప్రాధాన్యత క్రమంలో ఉన్న పనులను తొలుత చేపట్టాలని కలెక్టర్ అధికారులు సూచించారు. అనంతరం కలెక్టర్ స్థానిక జగన్నాథపురం ఏటిమొగ వద్దనున్న కాకినాడ స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన బోట్ బిల్డింగ్ యార్డును పరిశీలించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పోర్టు అధికారి ధర్మశాస్త్ర, మత్స్య శాఖ ఏడీ కె. శ్రావణి కుమారి, పోర్టు ఎస్ఈ రాఘవరావు, ఏపీ మారిటైం బోర్డు డీఈ పుల్లారావు, స్మార్ట్ సిటీ ఎస్ఈ సత్యనారాయణరాజు, ఎఫ్.డీ.ఓలు ఎ.అనిల్, ఆర్. నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

### వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సంయుక్త సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో డీఎంహెచ్వో డాక్టర్ హేమంత్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ పి డి కె సీతామహాలక్ష్మి, పి హెచ్ సి యు హెచ్ సి అసుపత్రుల వైద్యాధికారులు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారులు సూపర్వైజర్లు హాజరయ్యారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి సూచికలు 14 గ్రామ వార్డు సచివాలయాల స్థాయి నుండి ప్రణాళిక విధంగా అమలు చేయాలన్నారు. కనీసం 90 శాతం కి మించి అమలు ఉండాలన్నారు. సంపూర్ణ పోషణ, కోవిడ్ టీకాలు, ప్రధానమంత్రి మాతృ వందన యోజన జననీ సురక్ష కార్యక్రమం సుఖ ప్రసవాలు ఎటువంటి లోటు రానీయకుండా నిర్వహించాలన్నారు. బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. అన్ని కార్యక్రమాల డేటా అంటే తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు, గ్రామీణ ఆరోగ్యం, పౌష్టికాహారం పటిష్టం గా అమలు చేయాలన్నారు. ఉత్తమ సేవలు అందించి డేటా ఎంట్రీ సక్రమంగా చేసిన రోలుగుంట తాళ్లపాలెం హరిపాలెం శారదానగర్ డాక్టర్ల ను అభినందించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ హేమస్ మాట్లాడుతూ డేటా ఎంట్రీ పై పూర్తిగా దృష్టి సారించాలని ప్రపంచ జనాభా దినోత్సవం కి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

### సుమారు 27 లక్షల విలువైన మిరాజ్ ఖైనీ స్వాధీనం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని శంకరం ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద శనివారం ఉదయం కంటైనర్ లో అక్రమంగా తరలిస్తున్న మిరాజ్ ఖైనీ ని స్వాధీన పరుచుకున్నట్టు అనకాపల్లి పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు. కర్ణాటక నుండి ఒరిస్సా కు ఈ ఖైనీనితరలిస్తుండగా పట్టుకున్నట్టు అని తెలిపారు. కంటైనర్ లో 109 బస్తాల మిరాజ్ కైని ఉన్నట్టు ఆయన తెలిపారు. దీని విలువ 27 లక్షల 46వేల 800 రూపాయలు ఉంటుందని అన్నారు. డ్రైవర్ అమూల్ సింగును అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రామకృష్ణ తెలిపారు

# విశాఖ సమాచారమ్

ఆదివారం 3-7-2022


## శ్రీజగన్నాథుడి - 56రకాల - మహాప్రసాదాలు

1. సాధ అన్నా(తెలుపు అన్నం) సాధారణ బియ్యం నీరు
2. కనికా - బియ్యం, నెయ్యి మరియు చక్కెర(పొంగలి లాగా)
3. దహి పాఖల్ - పెరుగు బియ్యం మరియు నీరు(దద్ధోజనం లాగా)
4. అడా పాఖల్ - బియ్యం, అల్లం మరియు నీరు
5. తాలి ఖేచెడి - పప్పు, చక్కెర మరియు నెయ్యితో బియ్యం
6.అజ్య అన్నం - నెయ్యితో కలిపి వండిన బియ్యం
7. ఖేచెడి - లెంటిల్‌తో కలిపిన వండిన బియ్యం
8. మిఠా పాఖల్ - బియ్యం, చక్కెర మరియు నీరు
9. ఒరియా పఖల్ - బియ్యం, నెయ్యి, నిమ్మ మరియు ఉప్పు

స్వీట్స్

10. ఖాజా - గోధుమలతో తయారవుతుంది
11. గజా - గోధుమ, చక్కెర మరియు నెయ్యితో తయారు చేస్తారు
12. లాడు - గోధుమ, చక్కెర మరియు నెయ్యితో తయారు చేస్తారు
13. మగజ లాడు
14. జీరా లాడు
15. జగన్నాథ్ బల్లవ్ - గోధుమ, చక్కెర మరియు నెయ్యి
16. ఖురుమా - గోధుమ, చక్కెర మరియు ఉప్పుతో తయారు చేస్తారు
17. మాతాపులి - నెయ్యి, అల్లం మరియు ఒక రకమైన బీన్స్ ను మందపాటి పేస్ట్ లోకి తయారు చేస్తారు
18. కాకర - నెయ్యి మరియు గోధుమలతో తయారు చేస్తారు
19. మారిచి లాడు - గోధుమ మరియు చక్కెరతో తయారవుతుంది
20. లుని ఖురుమా - గోధుమ, నెయ్యి మరియు ఉప్పుతో తయారు చేస్తారు

(సునా వేశ సమయంలో బాహుద యాత్రకు తిరిగి రావడం, రసగోల్లను భోగాస్ గా అర్పిస్తారు, కానీ మరే రోజున భోగ్ కోసం రసగోల్లలను అనుమతించరు)

కేకులు, పాన్కేక్లు మరియు పట్టీలు

21. సువార్ పిఠా - గోధుమ మరియు నెయ్యితో తయారు చేస్తారు
22. చాడై లాడా - గోధుమ, నెయ్యి మరియు చక్కెరతో తయారు చేస్తారు
23. జిల్లి - బియ్యం పిండి, నెయ్యి మరియు చక్కెర
24. కాంతి - బియ్యం పిండి మరియు నెయ్యి
25. మాండా - గోధుమ మరియు నెయ్యితో తయారు చేస్తారు
26. అమాలు - గోధుమ, నెయ్యి మరియు చక్కెరతో తయారు చేస్తారు
27. పూరి - గోధుమ మరియు నెయ్యితో తయారు చేసి, చిన్న సన్నని పాన్ కేక్ లాగా లోతుగా వేయించాలి
28. లూచి - బియ్యం, పిండి మరియు నెయ్యితో తయారు చేస్తారు
29. బారా - పెరుగు, నెయ్యి మరియు ఒక రకమైన బీన్స్
30. దహి బారా - ఒక రకమైన బీన్స్ మరియు పెరుగుతో చేసిన కేక్
31. అరిసా - బియ్యం పిండి మరియు నెయ్యితో చేసిన ఫ్లాట్ కేక్
32. త్రిపురి - బియ్యం, పిండి మరియు నెయ్యితో చేసిన మరో ఫ్లాట్ కేక్
33. రోసపాక్ - గోధుమలతో చేసిన కేక్ మరియు

పాల సన్నాహాలు

34. ఖిరి - పాలు, బియ్యంతో చక్కెర
35. పాపుడి - పాలు క్రీమ్ నుండి మాత్రమే తయారుచేస్తారు
36. ఖువా - స్వచ్ఛమైన పాలు నుండి తయారుచేయడం చాలా గంటలు నెమ్మదిగా ఉడకబెట్టడం వంటి మృదువైన కస్టర్డ్‌కు
37. రసబాలి - పాలు, చక్కెర మరియు గోధుమలతో తయారవుతుంది
38. టాడియా - తాజా జున్ను, చక్కెర మరియు నెయ్యితో తయారు చేస్తారు
39. ఖేనా ఖాయ్ - తాజా జున్ను, పాలు మరియు చక్కెరతో తయారు చేస్తారు
40. బాపూడి ఖాజా - పాలు, చక్కెర మరియు నెయ్యి క్రీమ్
41. ఖువా మండా - పాలు, గోధుమ మరియు నెయ్యితో తయారు చేస్తారు
42. సరపుల్లి - ఇది తయారుచేయడానికి అత్యంత ప్రసిద్ధ మరియు కష్టతరమైన పాల వంటకం. ఇది స్వచ్ఛమైన పాలతో గంటలు నెమ్మదిగా ఉడకబెట్టి పెద్ద పిజ్జా ఆకారపు పాన్లో వ్యాపిస్తుంది.

కూరగాయలతో కూర

43. డాలీ
44. బిరి డాలీ
45. ఉరిడ్ దళ్
46. ??ముగదళ్
47. దలామా - ఒరియా హోమ్‌లో విలక్షణమైన వంటకాల్లో ఇది ఒకటి. ఇది దహ్ల్ మరియు వెజిటబుల్ కలయిక. సాధారణంగా వంకాయ, బీన్స్, చిలగడదుంప మరియు టమోటాలు, టమోటాలు ఆలయ సన్నాహాలలో ఉపయోగించబడవు. కొబ్బరికాయలు మరియు ఎండిన కూరగాయల బోధి అని పిలుస్తారు, ఇది ఒక ముష్ గదిలాగా కనిపిస్తుంది మరియు ప్రోటీన్ అధికంగా ఉంటుంది.
48. మౌర్
49. బేసర్
50. సాగ్ - ఒక చిటికెడు వంటకం
51. పొటాల రాస
52. గోఠి బైగనా
53. ఖాటా
54. రైతా - పెరుగు మరియు ముల్లంగితో కూడిన వంటకం వంటి పెరుగు.
55. పిటా
56. బైగిల్ని

మహాప్రసాదం మానవ బంధాన్ని పటిష్ఠం చేస్తుంది, కర్మలను పవిత్రం చేస్తుంది.

# మన్యంలో టీడీపీలో చేరిన 100 కుటుంబాలు



పాడేరు, (విశాఖ సమాచారమ్): ముంచంగిపుట్టు మండలం కిలగడ పంచాయితీలో అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ముంచింగ్ ఫుట్ మండలం కీలగాడలో పర్యటించారు కీలగాథ పంచాయితి సర్పంచ్ గ్రామ పెద్దలు ఏర్పాటు చేసిన పార్టీ చేరికలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని కీలగడ సర్పంచ్ కొడ శివ శంకర్, వైస్ సర్పంచ్ వంతల జగన్నాథం వార్డు మెంబర్ వంటారి నందన్న మాజీ సర్పంచ్ కొడా విజయకుమార్ తో పాటు పంచాయితి వైసిపి పార్టీ ముఖ్య నాయకులు అంబిడి నాగేశ్వరరావు,చిట్టపులి సాంబమూర్తి పడాల్,మజ్జి కృష్ణ మూర్తి, సల్లంగి శ్యామ్ సుందర్, బిముని నీలకంఠం పడాల్,చెంద ప్రసాదరావు,గుబారి నాగరాజు,బాబుసల పంచాయితి నుండి సీపీఎం పార్టీ కార్యకర్తలు నరేష్, బాలన్నతో పాటు 100 కుటుంబాలకు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా సర్పంచ్ శివ శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అసమర్థ పాలనపై విసిగిపోయి తెలుగుదేశం పార్టీలోకి చేరమని గ్రామంలో అభివృద్ధి శూన్యమని పంచాయితీలో ఎక్కడ చూసినా సమస్యలే కనిపిస్తున్నాయని అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి జరిగిందని వైసిపి ప్రభుత్వం జీఓ నెం3 రద్దు చేసి గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు లేకుండా చేశారని అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం బస్సు ఛార్జీలు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానికి అంటే విధంగా ఉన్నాయని ప్రజలు వైసిపి ప్రభుత్వం మీద నమ్మకంతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించారని కానీ ప్రజలు వైసిపి ప్రభుత్వం మోసం చేశారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేసి చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తాయనీ ఎదురు చూస్తున్నారనీ మాజీ మంత్రి కీడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రటరీ కంతేరి జగత్ రాయ్,అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరి శాస్త్రి బాబు,మండల ఉపాధ్యక్షుడు బాబ్జీ,రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు,సర్పంచులు పాండురంగ స్వామి,లక్ష్మణ్, కుమడ మాజీ సర్పంచ్ కుడా వెంకటరావు,మాజీ సర్పంచ్ చిత్తపులి రాజేశ్వరి టిఎన్ఎస్ఎఫ మండల నాయకులు చిరంజీవి,మజ్జి చిన్ని బాబు,యూత్ నాయకులు పాంగి కామేశ్వరరావు,మండి ప్రభాకర్, రామదాసు,ప్రసాద్,నాగరాజు, గోపాల్,రామో,టీడిపి సీనియర్ నాయకులు క్షేత్రపాలుడు,లకే కేశ్వరారవు, కొడ ప్రసాద్,మజ్జి కృష్ణ మూర్తి, చిరంజవి పదాల్ గంపరై సింహాచలం, నారాయణ పడల్, అడికటియ ఈశ్వరరావు,మురళి,సదానందం, ఐటీడీపి కో కన్వీనర్ శివ సాగర్ తదితరులు గ్రామస్తులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పెద తమ్మెంగుల గ్రామ పంచాయితిలో సమస్యలు పరిష్కరించండి




పాడేరు, (విశాఖ సమాచారమ్): పాడేరు ముంచింగ్ ఫుట్ విశాఖసమాచారామ్ జులై 2 ముంచింగ్ ఫుట్ మండలం పెద తమెంగుల పంచాయతీ లో మంచి నీటి సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని సమస్య ను అధికారులు దృష్టికి తీసుకువెళ్తాన్నారు, ప్రభుత్వ అధికారులు గ్రామంలో సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు,

ముంచంగిపుట్టు మండలం జర్జుల పంచాయితి పెద తమ్మెంగుల గ్రామంలో అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ శనివారం పర్యటించారు ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు అనంతరం మండల టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మీద ప్రజలకు నమ్మకం పోయిందని పెద తెమ్మెంగుల గ్రామమంతా తెలుగుదేశం పార్టీలో చేరారని పంచాయితీలో ఏ గ్రామంలో వెళ్ళిన మంచి నూనె ధరలు,పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెంచేసెరని వైసిపి ప్రభుత్వనికి నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారని కానీ పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని తమ్మెంగుల గ్రామంలో కనీసం మంచినీటి సమస్య పరిష్కరించలేని పరిస్తితిలో వైసిపి ప్రభుత్వం ఉందని అదే విధంగా సి సి రోడ్లు,డ్రైనేజ్ పనులు చేయలేని స్థితిలో రాష్ట్ర వైసిపి ప్రభుత్వం ఉందని రాబోయే రోజుల్లో వైసిపి ప్రభుత్వనికి ప్రజలు గుణ పాఠం చెప్పటం ఖాయమని బస్సు ఛార్జీలు నిత్యావసర సరుకుల ధరలు వెంటనే తగ్గించాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరి శాస్త్రి బాబు, మండల జనరల్ సెక్రెటరీ కంతెరి జగత్ రాయ్, మండల ఉపాధ్యక్షుడు బాబ్జీ,రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు,సర్పంచులు పాండురంగ స్వామి,లక్ష్మణ్, కుమడ మాజీ సర్పంచ్ కుడా వెంకటరావు, టిఎన్ఎస్ఎఫ్ మండల నాయకులు చిరంజీవి,మజ్జి చిన్ని బాబు,యూత్ నాయకులు పాంగి కామేశ్వరరావు,మండి ప్రభాకర్, రామదాసు,ప్రసాద్,నాగరాజు, గోపాల్,రామో,టీడిపి సీనియర్ నాయకులు క్షేత్రపాలుడు,అడికటియ ఈశ్వరరావు, మురళి,సదానందం, ఐటీడీపి కో కన్వీనర్ శివ సాగర్ తదితరులు గ్రామస్తులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖపట్నం జిల్లాలో పంచాయితీ బదిలీలు వున్నాయా లేవా

## గందరగోళంలో మూడు జిల్లాల పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది. గడువు దాటినా నిర్ణయం తీసుకోని కలక్టర్లు అనకాపల్లి కలక్టరు , పాడేరు కలక్టర్లుతోనే సమస్యలు!

గోపాలపట్నం, (విశాఖ సమాచారమ్): గత నెల 7 వ తేదీన ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం యిచ్చింది . టైం సరిపోదని గత నెల 17 వ తేదీ నుండి 30 వరకు బదిలీలు నిర్వహించమని అన్ని జిల్లాల కలక్టర్లుకు జీ.వో నెంబరు 116 ఉత్తర్వులు జారీ చేసారు. అన్ని శాఖలకు దిశా నిర్దేశాలు జారిచేసారు. పాత జిల్లాల ప్రాతిపదికనే బ్రాన్సుసరే చేయాలని ఆదేశాలు జారీ చేసారు , పాత జిల్లాలు అంటే విశాఖ , అనకాపల్లి , పాడేరు జిల్లాలకు విశాఖపట్నం కలక్టరు నోడల్ అధికారి , అయితే ఈ జిల్లాలలో వున్న సిబ్బంది డేటాను డి.పి.వోల ద్వారా సేకరించి వాళ్ళ అప్లికేషన్లు తనిఖీ చేసిన అనంతరం , విశాఖపట్నం కలక్టరు వారికి పంపి వారి అనుతితో మాత్రమే సిబ్బందికి బదిలీ ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్దేసిస్తే దానికి విరుద్ధంగా అనకాపల్లి, పాడేరు కలక్టర్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది . జూన్ 30 గడువు దాటినప్పటికీ జిల్లాలవారిగా డేటాను అనకాపల్లి, పాడేరు కలక్టర్లు డి.పి.వోలద్వారా కలక్టర్లు . డేటా పంపించలేదు. అన్ని శాఖలలో బదిలీలు పూర్తికావచ్చినా విశాఖపట్నం మూడు జిల్లాలలోని కలక్టర్ల వలన ముఖ్యంగా అనకాపల్లి కలక్టరు ఏకపక్ష నిర్ణయంతో ఈ సంత్సరం బదిలీలు జరగవేమో అని పంచాయితీ కార్యదర్శులు, మినిస్టిరియల్ సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. కలక్టర్లు మా జిల్లాలో మేమే చేసుకుంటామనే దోరణితో వున్నారు. మా జిల్లాలో మేమే చేసుకుంటానంటే పంచాయితీ రాజ్ వ్యవస్థలో కుదిరే పరిస్థితి కనిపించడం లేదు . జిల్లాల విభజన తరువాత అనకాపల్లి పెద్ద జిల్లా అక్కడ సిబ్బందిని పాడేరుకు కొంతమందిని పంపించవలసియుంది కాని సిబ్బందిని నేను పంచను అని అనకాపల్లి కలక్టరుమొండికేసి వున్నారు. దీనితో 30న జరగవలసిన బదిలీలు యింతవరకు జరగలేదు. అనకాపల్లి , పాడేరు కలక్టర్లే సిబ్బంది బదిలీలకు శాపమా అనే అనుమానం వ్యక్తం అవుతుంది.

జిల్లాలో 936 పంచాయితీలు వున్నాయి . మూడు జిల్లాలు కలిపి , పాడేరు 244 పంచాయితీలు , అక్కడనుండి రావలసిన సిబ్బంది , మేము జిల్లాలు విడిపోయిన కలక్టర్లు పట్టింపులకు మేమే బలి అవ్వాలా అని పలువురు పంచాయితీ ఉద్యోగులు రోదిస్తున్నారు . వచ్చే బదిలీలు ఏ జిల్లాలకు ఆజిల్లాలలోనే , ఈ అవకాశం ఈ సంవత్సరమే వుంటుంది మరల మాకు పాడేరు నుండి కిందకు దిగే అవకాశం రాదు అని వాపోతున్నారు . కాని కలక్టర్లు జిల్లా అధికారులు : పట్టించుకోవడం లేదు . ఇంక ఈ సంత్సరానికి ట్రాన్సుపర్స్ లేనట్లే అనిపిస్తుంది.

# న్యాయాధికారికి ఘన వీడ్కోలు



గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక కోర్టులో న్యాయాధికారి సత్యనారాయణ మూడు సంవత్సరాలు అనేక సేవలను అందించి డేరింగ్ అండ్ డాషింగ్ గా న్యాయపరంగా ఎన్నో ఉన్నతమైన తీర్పులను ఇచ్చి గాజువాక బార్ డెవలప్మెంట్ కోసం ఎంతో కృషి చేసి వైజాగ్ కోర్టులో తన సేవలందించి జూన్ 30న పదవీ విరమణ చేసిన సందర్భంగా ఆయనకు వైజాగ్ బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. జడ్జి సత్యనారాయణ మాట్లాడుతూ తన సర్వీసులో న్యాయ పరంగా ఎన్నో తీర్పులు ఇచ్చానని న్యాయవాదుల అందరూ తనకు సపోర్టు నిచ్చారని తన న్యాయ వృత్తి ముగించకుండా ఇప్పుడు వేరొక కోర్టులో తనకు జడ్జ్ గా అవకాశం రావడం చాలా సంతోషకరం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండి బోయిన లక్ష్మి న్యాయవాది నవ్య శ్రీ ఆయనను ఘనంగా సత్కరించారు ఈ క్రమంలో వైజాగ్ బార్ అధ్యక్ష కార్యదర్శులు బార్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ చార్జీలు తగ్గించాలి.. రాస్తారోకో



పరవాడ,, ( విశాఖ సమాచారమ్ ): మండల కేంద్రమైన పరవాడ సినిమా హాల్ జంక్షన్ వద్ద శనివారం సిపిఎం ఆధ్వర్యంలో పెంచిన ఆర్టీసీ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకురాలు పి మాణిక్యం మాట్లాడుతూ పెంచిన ఆర్టీసీ చార్జీలు తక్షణమే తగ్గించాలని, రెండు నెలల కాలంలో ఆర్టీసీ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపడం దుర్మార్గమని అన్నారు. ఈ చార్జీలు పెరగడం వల్ల రాష్ట్ర ప్రజలపై 8 కోట్ల రూపాయలు భారం పడుతుందని అన్నారు. ప్రైవేట్ రవాణా సంస్థని ప్రోత్సహించి ఆర్టీసీని బలహీనపరిచే ప్రయత్నమే ఆర్టీసీ చార్జీలు పెంచడం అని మండిపడ్డారు. ఇప్పటికే ప్రజలపై విద్యుత్ చార్జీలు, ఇంటి పన్ను చెత్త పన్ను, ఆస్తి పన్ను నిత్యవసర సరుకులు ధరలు పెరగడంతో ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టుగా ఆర్టీసీ చార్జీలు మరింత భారం అవుతాయని బస్ చార్జీలతోపాటు బస్సు పాస్ రేట్లు కూడా పెంచడం అన్యాయం అన్నారు. దీనికి తోడు కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపుతుందని బిజెపి వైసిపి ప్రభుత్వాలు పోటీపడి ధరలు పెంచుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గని శెట్టి సత్యనారాయణ, కె నాయుడు, జి శ్రీను, పల్లె అప్పారావు, లచ్చి బాబు, బాబ్జి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ ధరల పెంపుపై నిరసన

గాజువాక, (విశాఖ సమాచారమ్): ఈ రోజు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అదేశాలమేరకు "పెంచిన ఆర్‌టిసి బస్సు ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ" అనకాపల్లి పట్టణంలో ఆర్‌టిసి కాంప్లెక్స్ ముందు జరిగిన నిరసనలి కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి " పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని"నిరసనలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఆయన ఆర్‌టిసి బస్సులో ప్రయాణించి,వైకాపా ప్రభుత్వ నిరంకుశ విధానాలను వారికి తెలియజేసారు. అనంతరం డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 10 వ వార్డు లో ఇళ్ల పట్టాల పంపిణీ



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 10 వ వార్డులో ఇల్లు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని పదో వార్డు ఇన్చార్జి , మాజీ కార్పొరేటర్ జగ్గు పిల్ల అప్పలరాజు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త , వి .ఎమ్. ఆర్. డి ఏ చైర్పర్సన్ అక్కరమాని విజయ నిర్మల పాల్గొన్నారు . అనంతరం ఆమె చేతుల మీదుగా అందజేశారు . సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలనే సంకల్పంతో పనిచేస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా ఇన్చార్జ్ మాజీ కార్పొరేటర్ జయ అప్పలరాజు , స్థానిక వైకాపా నాయకులు వైద నారాయణ, ఒమ్మి శ్రీను , పతి వాడ కనకరాజు , కంట్రేడ్డి కన్నబాబు , రామన్న పాత్రుడు, మణ్యల వెంకటరమణ , కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రోజుకి ఇంత వాల్‌నట్ తింటే చాలు అధిక రక్తపోటు తగ్గుతుంది



వాల్‌నట్‌లు చాలా డెజర్ట్‌లకు జోడించబడతాయి. ఇది దాని రుచి మరియు పోషణ కోసం అనేక ఆహారాలకు జోడించబడుతుంది. ధాన్యాలలో రారాజుగా పేరొందిన ఇందులో ఎన్నో పోషకాలు ఉన్నాయి.

ఈ పగిలిన వాల్నట్ రెండు భాగాలుగా విభజించబడింది. దాని బయటి పొరలు పోషకాలను నిలుపుకుంటాయి. ప్రతిరోజూ వాల్‌నట్‌లను తినడం వల్ల మీకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఇది రక్తపోటును నియంత్రించడంలో ప్రత్యేకంగా సహాయపడుతుంది.

చర్మ ఆరోగ్యం అన్ని చర్మ మరియు జుట్టు సంరక్షణ ఉత్పత్తులలో వాల్‌నట్‌లను ఉపయోగించడం మీరు చూడవచ్చు. వాల్‌నట్స్‌లోని విటమిన్‌లు మీ చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి మరియు వాటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీకు అనేక అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి.

పోషకాలు వాల్‌నట్స్‌లో ఐరన్, జింక్, విటమిన్ ఇ మరియు కాల్షియం పుష్కలంగా ఉన్నాయి. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో చెడు కొవ్వులు పేరుకుపోకుండా నిరోధిస్తాయి. అలాగే ఇందులో ఉండే ఒమేగా 3 యాసిడ్ మరియు ఆల్ఫా లినోలిక్ యాసిడ్ రక్తపోటును స్థిరంగా ఉంచడంలో సహాయపడతాయి. వాల్‌నట్‌లను తీసుకోవడం వల్ల హృదయ సంబంధ సమస్యలు ఉన్నవారిలో రక్తపోటు తగ్గుతుంది.

రక్తపోటు అధిక రక్తపోటు ఉన్నవారు ఖచ్చితంగా తక్కువ సంతృప్త కొవ్వులను వారి ఆహారంలో చేర్చుకోవాలి. ఇది వాపు మరియు ఆక్సీకరణ ఒత్తిడితో పోరాడటానికి పాలీఫెనాల్స్, %ూూూ% ఒమేగా-3 యాసిడ్ మరియు మెగ్నీషియంలను కలిగి ఉంటుంది. మీరు రోజుకు తినే ఆల్ఫా లినోలెయిక్ యాసిడ్ ప్రతి గ్రాము గుండె జబ్బుతో మరణించే ప్రమాదాన్ని 10% తగ్గిస్తుందని పరిశోధకులు నిరూపించారు.

దుష్ప్రభావాలు కాబట్టి మీరు మరీ ఎక్కువ వాల్‌నట్‌లను జోడించాల్సిన అవసరం లేదు. ఆరోగ్యకరమైన పదార్థాలను కూడా ఎక్కువగా తినడం వల్ల అనేక దుష్ప్రభావాలు ఉంటాయి. మీ ఆహారంలో 45 గ్రాముల కంటే ఎక్కువ వాల్‌నట్‌లను ఎప్పుడూ చేర్చవద్దు మరియు మీరు దాని నుండి ఆరోగ్య ప్రయోజనాలను పొందుతారు. సులభంగా అందుబాటులో ఉంటుంది, మీరు దీన్ని మీకు కావలసిన విధంగా మీ ఆహారంలో చేర్చుకోవచ్చు.

ఎలా తీసుకోవాలి? పెరుగు లేదా వోట్మీల్ కు రఫ్ గా చేసిన లేదా పొడి చేసిన వాల్నట్లను జోడించండి. వాల్‌నట్‌లను పచ్చిగా తినడం కంటే నీటిలో నానబెట్టి తినడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు లభిస్తాయని పోషకాహార నిపుణులు అంటున్నారు.

# బ్రౌన్ రైస్ తింటే అధిక రక్తపోటుకు చెక్ పెట్టినట్టే..బ్రౌన్ రైస్ ప్రయోజనాలు

బ్రౌన్ రైస్..ఆరోగ్యానికి అద్భుతమైన ఆహార పదార్థం. మెరుగైన ఆరోగ్యం కోసం ప్రస్తుతం విరివిగా ఉపయోగిస్తున్న బియ్యం. బ్రౌన్ రైస్‌తో మీ బ్లడ్ షుగర్ పూర్తిగా నియంత్రణలో ఉంటుందని తెలుసా..ఆ వివరాలు మీ కోసం..



ఆధునిక జీవనశైలి కారణంగా ఎదురయ్యే సకల రోగాలకు కారణం చెడు ఆహారపు అలవాట్లే. అందుకే ఎక్కువ మంది బ్రౌన్ రైస్‌ను ఆశ్రయిస్తున్నారు. బ్రౌన్ రైస్ అంటే ధాన్యం తొక్కని తొలగించిన తరువాత ఉండే బియ్యమే. రంగు కాస్త బ్రౌన్ కలర్‌లో ఉండటం వల్ల బ్రౌన్ రైస్ అని పిలుస్తారు. బియ్యాన్నిపూర్తిగా ప్రాసెస్ చేయనప్పుడు ఇదే రంగులో ఉంటుంది. పూర్తిగా శుభ్రం చేస్తే తెలుపు రంగులో ఉంటుంది. ఈ బ్రౌన్ రైస్ తినడం వల్ల ఆరోగ్యపరంగా చాలా ప్రయోజనాలు కలుగుతాయి. ప్రాసెస్ చేయని బియ్యం కాబట్టే..ఇందులో న్యూట్రియంట్లు ఎక్కువ మోతాదులో ఉంటాయి. బ్రౌన్ రైస్ లేదా అన్‌ప్రాసెస్డ్ రైస్ ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..

బ్రౌన్ రైస్ ప్రయోజనాలు, మీ గుండె పదిలం

బ్రౌన్ రైస్‌లో పుష్కలంగా లభించే పోషక పదార్థాలు చాలా లాభదాయకంగా ఉంటాయి. ఇందులో లభించే ఫైబర్ గుండె సంబంధిత వ్యాధులు, ముప్పును తగ్గిస్తాయి. ఇందులో లిగ్నాన్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది మన శరీరంలో కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు ఉపయోగపడుతుంది. అంతేకాకుండా అధిక రక్తపోటును తగ్గిస్తాయి.

బరువు తగ్గించేందుకు బ్రౌన్ రైస్ తినడం వల్ల మీ శరీర బరువు కూడా తగ్గుతుంది. ఎందుకంటే ఇది రిఫైండ్ రైస్ కాదు. అదే వైట్ రైస్ లేదా ప్రాసెస్డ్ బియ్యంలో న్యూట్రియంట్లు, ఫైబర్ చాలా తక్కువగా ఉంటాయి. ఫలితంగా శరీరానికి పోషక పదార్థాలు తక్కువగా లభిస్తాయి. అదే బ్రౌన్ రైస్ తింటే మాత్రం..పుష్కలంగా ఉండే ఫైబర్, న్యూట్రియంట్ల కారణంగా బరువు తగ్గడంలో కీలకపాత్ర పోషిస్తుంది.

# ఇవి తీసుకుంటే.. కీళ్ల నొప్పులు వెంటనే తగ్గుతాయ్..!



ఈ రోజుల్లో మోకాళ్లు, కీళ్ల నొప్పులు చాలామంది ఎదుర్కొంటున్న సమస్య. ఒకప్పుడు వయసుపెరిగే కొద్దీ ఈ నొప్పులు వచ్చే. ఆధునిక జీవనశైలిలో మార్పులతో చిన్న వయసు వారు ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్య ఉంటే.. లేస్తే కూర్చోలేరు, కూర్చుంటే లేవలేరు. కీళ్ల నొప్పుల సమస్య ఉన్నవారికి.. వర్షాకాలం మరింత బాధాకరంగా ఉంటుంది. చల్లని వాతావరణం కీళ్లపై చాలా ఒత్తిడిని కలిగిస్తుంది. తేమ స్థాయిలు, వాతావరణ పీడనం, ఉష్ణోగ్రతలో ఆకస్మిక మార్పుల కారణంగా.. వర్షాలు ప్రారంభమైన వెంటనే చాలా మందికి కీళ్ల నొప్పులు బాధిస్తాయి. కండరాలు గట్టిపడటం వల్ల.. ఈ నొప్పులు మరింత ఎక్కువవుతాయి.

కీళ్ల నొప్పులకు చాలా కారణాలు ఉంటాయి. ఈ రోజుల్లో చెడు ఆహార అలవాట్ల కారణంగా.. కీళ్ల నొప్పుల సమస్య ఎక్కువ అవుతుంది. మన శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరుగడం వల్ల కూడా కీళ్ల నొప్పు వచ్చే అవకాశం ఉంది. శరీరంలో యూరిక్ యాసిడ్ పరిమాణం పెరిగితే.. క్రమంగా ఇవి స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోతాయి. బలహీనత వల్ల కూడా కీళ్ల నొప్పులు వచ్చే అవకాశం ఉంది. జన్యుపరమైన కారణాల వల్ల, వయసు పెరిగే కొద్దీ కీళ్ల నొప్పులు వస్తాయి. మన జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకుని, డైట్‌లో కొన్ని ఆహార పదార్థాలు చేర్చుకుంటే.. కీళ్ల నొప్పుల సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చని వేదాస్ క్యూర్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్, ఆయుర్వేద నిపుణుడు, డా. వికాస్ చావ్లా అన్నారు. కీళ్ల నొప్పులు తగ్గడానికి కొన్ని సూచనలు చేశారు.

**వెల్లుల్లి**.. శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగితే.. కీళ్ల నొప్పులు వచ్చే అవకాశం ఉంది. యూరిక్ యాసిడ్‌ను తగ్గించడంలో వెల్లుల్లి సమర్థవంతంగా పని చేస్తుంది. కీళ్ల నొప్పులతో బాధపడేవారు వెల్లుల్లి తీసుకోవడం మంచిది. ఉదయం ఖాళీ కడుపుతో 3-4 వెల్లుల్లి రెబ్బలు తీసుకోవాలి. మరీ ఘాటుగా అనిపిస్తే.. దానికి ఉప్పు, ఇంగువ, జీలకర్ర కలిపి తీసుకుంటే.. టేస్టీగా ఉంటుంది.

**అల్లం**.. అల్లంలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఆర్థరైటిస్‌తో బాధపడేవారు అల్లం తీసుకుంటే.. కీళ్ల నొప్పులు, కీళ్ల వాపులు రెండూ తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లం తీసుకుంటే.. శరీరంలో అధికంగా ఉన్న యూరిక్ యాసిడ్ తగ్గుతుంది. అల్లం నూనెను కీళ్లపై మసాజ్ చేస్తే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఆపిల్ సైడర్ వెనిగర్**.. ఆపిల్ సైడర్ వెనిగర్‌లో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. దీనిలో ఉండే.. ఎసిడిక్ యాసిడ్, పెక్టిన్, మాలిక్ యాసిడ్ శరీరంలోని హానికరమైన పదార్థాలను బయటకు పంపడంలో సహాయపడతాయి. భోజనానికి ఒక గంట ముందు లేదా ఉదయం ఖాళీ కడుపుతో ఆపిల్ సైడర్ వెనిగర్ తీసుకుంటే మంచిది. ఒక టీస్పూన్ వెనిగర్‌ను ఒక గ్లాసు నీటిలో కలిపి తాగాలి. దీనిని ఎక్కువగా తీసుకుంటే.. ఆరోగ్యానికి హాని కలిగే అవకాశం ఉంది.

**వాము**.. వాములో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. వాము రెగ్యులర్‌గా తీసుకుంటే.. యూరిక్ యాసిడ్ సమస్య పరిష్కారం అవుతుంది. వాము రాత్రంతా నీటులో నానబెట్టి.. మరుసటి రోజు ఈ నీటిని తాగితే, కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం లభిస్తుంది.

**పసుపు**.. మన కిచెన్ కామన్‌గా కనిపించే.. దినుసులలో పసుపు ఒకటి. పసుపులో ఎన్నో ఔషద గుణాలు ఉంటాయి. ఇందులో ఉండే.. కర్క్యుమిన్ నేచురల్ పెయిన్ కిల్లర్‌లా పనిచేస్తుంది. కీళ్ల నొప్పి నుంచి ఉపశమనం పొందడానికి.. ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో ఒక చెంచా పసుపు కలిపి తాగితే మంచిది. కీళ్ల వద్ద పసుపు నూనెతో మర్దనా చేసినా రిలీఫ్ ఉంటుంది. పసుపులో యాంటీ ఇన్ఫ్లమేటరీ, ఫంగిసైడల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి.

**ఆలివ్ ఆయిల్**.. ఆలివ్ ఆయిల్ వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఆలివ్ ఆయిల్‌తో మసాజ్ చేస్తే.. ఎముకలు దృఢంగా మారడంతో పాటు చర్మానికి పోషణ అందుతుంది. ఆలివ్ ఆయిల్‌తో కీళ్లకు మసాజ్ చేయడం వల్ల నొప్పి నుంచి ఉపశమం లభిస్తుంది. ఈ నూనెలో విట మిన్-ఇ, విటమిన్-కె, ఒమేగా-3, యాంటీ-ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి.

**ఫైబర్ డైట్**.. మీ డైట్‌లో ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే.. శరీ రంలో యూరిక్ యాసిడ్ అదుపులు ఉం టుంది. బాడీలో యూరిక్ యాసిడ్ మొతా దు పెరిగినా కీళ్ల నొప్పుల వచ్చే అవకాశం ఉంది. ఓట్స్, బ్రౌన్ రైస్, ఓట్ మీల్ వంటి ఆహరం మీ డైట్‌లో చేర్చుకోండి. ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే..మన జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుంది.

**ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్**.. ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్ శరీరానికి మేలు చేస్తాయనియయ అనేక అధ్యయనాలు స్పష్టం చేశాయి. గుండె ఆరోగ్యానికే కాదు. వాపు నివారణకూ తోడ్పడతాయి. కీళ్లవాతం బాధితుల్లో నొప్పి తగ్గటానికివి ఎంతగానో ఉపయోగపడుతున్నట్టు అధ్యయనాలు సూచిస్తున్నాయి. సాల్మన్ రకం చేపలు, అవిసె గింజలు, ఆలివ్ ఆయిల్, అవిసె గింజలు, వాల్‌నట్‌లు, వేరుశెనగ వంటి ఆహార పదార్థాల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి.

**వ్యాయామం**.. ప్రతి రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయడం మంచిది. రోజూ వ్యాయామం చేస్తే కీళ్లనొప్పుల సమస్యను దూరం చేసుకోవచ్చు. మీకు సూచ్ అయ్యే వ్యాయామం గురించి తెలుసుకోవడానికి ఫిజియోథెరపిస్టను సంప్రదించవచ్చు.

# పురుషుల అందాన్ని మెరుగుపరిచే కొన్ని కలబంద ఫేస్ ప్యాక్స్!



ఎండాకాలంలో చర్మంపై ఎండ ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ముఖ్యంగా ప్రతిరోజూ ఎండలోకి వెళ్లే వారికి చర్మం మరింత దిగజారడంతోపాటు పలు రకాల చర్మ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. కాబట్టి ఇతర సీజన్లలో మన చర్మానికి సరైన జాగ్రత్తలు తీసుకున్నా, తీసుకోకపోయినా, వేసవిలో మన చర్మాన్ని క్రమం తప్పకుండా చూసుకోవాలి. చర్మ సంరక్షణ విషయానికి వస్తే ఇది మహిళలకే కాదు పురుషులకు కూడా వర్తిస్తుంది.

స్త్రీలలాగా పురుషులు తమ చర్మాన్ని ఎల్లప్పుడూ జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం లేదు. ముఖానికి ఫేస్ ప్యాక్ వేసుకుంటే సరిపోతుంది. పురుషుల చర్మం స్త్రీల కంటే కొంచెం మందంగా ఉంటుంది. కాబట్టి ఫేస్ ప్యాక్స్ పురుషులకు మేలు చేస్తాయి. ఔషధగుణాలున్న కలబందతో ఫేస్ ప్యాక్ వేసుకోవడం కూడా చాలా మంచిది.

కలబంద మరియు నిమ్మరసం ఫేస్ ప్యాక్ స్త్రీల మాదిరిగానే పురుషుల చర్మం కూడా సూర్యరశ్మికి నల్లబడుతుంది. సూర్యరశ్మికి నల్లబడిన చర్మాన్ని తెల్లగా మార్చడానికి, అలోవెరా జెల్‌లో కొద్దిగా నిమ్మరసం కలపండి, మీ మెడ మరియు ముఖానికి అప్లై చేసి 10-15 నిమిషాలు నానబెట్టి తర్వాత కడిగేయండి.

అలోవెరా మరియు మ్యాంగో ఫేస్ ప్యాక్ చర్మంలో మృతకణాలు ఎక్కువగా ఉంటే ముఖం డల్ గా కనిపిస్తుంది. మృతకణాలను తొలగించడానికి అలోవెరా జెల్‌తో కొద్దిగా నిమ్మరసం మిక్స్ చేసి, ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల పాటు అలాగే ఉంచి, తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ ఫేస్ ప్యాక్ చర్మాన్ని పునరుజ్జీవింపజేసి కాంతివంతం చేస్తుంది.

అలోవెరా జెల్ మరియు రోజ్ వాటర్ ఫేస్ ప్యాక్ అలోవెరా జెల్‌తో మిక్స్ చేసి, అందులో కొద్దిగా రోజ్ వాటర్ వేసి, ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి, తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి.

కలబంద మరియు తేనె ఫేస్ ప్యాక్ కలబంద చర్మ కణాలను పునరుజ్జీవింపజేయడంలో సహాయపడుతుంది మరియు దాని లక్షణాలు చర్మాన్ని శుభ్రపరచి, ప్రకాశవంతం చేస్తాయి. ఈ ఫేస్ ప్యాక్‌ను సిద్ధం చేయడానికి, అలోవెరా జెల్‌ను కొద్దిగా తేనెను కలిపి, ముఖం మరియు మెడ ప్రాంతంలో అప్లై చేసి, 20 నిమిషాల పాటు ఉంచి తర్వాత కడిగేయాలి. ఈ ఫేస్ ప్యాక్ చర్మంలోని అదనపు నూనెను తొలగిస్తుంది.

కలబంద మరియు దోసకాయ ఫేస్ ప్యాక్ ఈ ఫేస్ ప్యాక్ చర్మంలోని మురికిని మరియు మృతకణాలను తొలగించడంలో గ్రేట్ గా సహాయపడుతుంది. ఈ ఫేస్ ప్యాక్ సిద్ధం చేయడానికి, దోసకాయ రసంలో పెరుగు మరియు అలోవెరా జెల్ మిక్స్ చేసి, మీ ముఖానికి అప్లై చేసి, చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. ఈ ఫేస్ ప్యాక్ చర్మాన్ని పునరుజ్జీవింపజేస్తుంది. పైన ఇచ్చిన ఫేస్ ప్యాక్‌లను పురుషులే కాదు స్త్రీలు కూడా ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్‌లను వారానికి 2-3 సార్లు అప్లై చేయడం వల్ల మీ చర్మం ఆరోగ్యంగా మరియు అందంగా ఉంటుంది.

# రాత్రి నిద్రపోయే ముందు ఈ టీ తాగితే.. స్లిమ్‌గా అవుతారు..!

ఈ రోజుల్లో అధిక బరువు పెద్ద సమస్యగా మారిపోయింది. మారిన జీవన విధానం, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా.. చాలా మంది ఓవర్ వెయిట్‌తో బాధపడుతున్నారు. ఈ క్రమంలో తీసుకునే ఆహారం, చేసే వ్యాయామాల విషయంలో కచ్చితమైన నియమాలు పాటిస్తున్నారు. వీ వెయిట్ లాస్ జర్నీని ఇంకా సులభం చేయడానికి.. మీరు నిద్రపోయే ముందు మేము చెప్పే టీలు తాగితే చాలు. మీరు చాలా త్వరగా బరువు తగ్గుతారు. చాలా మందికి బరువు తగ్గుదాం అని డిసైడ్ అయ్యాక.. వారి మైండ్‌లో వచ్చే ఒకే ఒక్క టీ లెమన్.. ఇది నిజమే, లెమన్ టీ బరువు తగ్గడానికి మీకు కచ్చితంగా సహాయపడుతుంది. కానీ.. మీకు ఇంకా చాలా ఆప్షన్స్ ఉన్నాయి. చాలా మంది బాగా నిద్రపట్టడానికి.. పడుకునే ముందు పాలు తాగుతారు.. మీరు పాల బదులుగా మేము చెప్పే టీ తాగితే.. మీకు ప్రశాంతంగా నిద్రపడుతుంది, బరువు సులభంగా తగ్గుతారు. ఆ టీలు ఏమిటో తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదివేయండి..

**దాల్చిన చెక్క టీ**.. దాల్చిన చెక్కను మనం వంటల్లో వాడుతూ ఉంటాం. దీని సువాసనే కాదు.. దీనిలోని పోషకాలు సూపర్ అని చెప్పాలి. దాల్చిన చెక్కలోని యాంటీబ్యాక్టీరియల్ లక్షణాలు పొట్టలోని చెడు బ్యాక్టీరియాను తొలగించి.. మనం తీసుకున్న ఆహారంలోని మంచి బ్యాక్టీరియా పొట్టలోకి చేరేందుకు సహాయపడుతాయి. తద్వారా జీర్ణవ్యవస్థ క్లీన్ అయ్యి.. ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఫలితంగా బరువు పెరగకుండా జాగ్రత్తపడచ్చు. దాల్చిన చెక్క శరీరంలోని వేడిని పెంచుతుంది. తద్వారా జీవక్రియల వేగం పెరుగుతుంది. ఇది అనవసర కొవ్వుల్ని కరిగించడంలో సహాయపడుతుంది. దాల్చినచెక్క యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఉబ్బరం, మీ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడు తుంది. దాల్చిన చెక్కలో ఉండే క్రోమియం ఆకలిని అదుపులో ఉం చుతుంది. శరీరంలోని గ్లూకోజ్ స్థా యుల్ని న్యూట్రల్ చేసి.. బరువు తగ్గేం దుకు సహాయపడుతుంది. మీరు నిద్రపోయేముందు దాల్చిన చెక్క టీ తాగితే త్వరగా బరువు తగ్గుతారు.

**చామంతి టీ**.. చామంతి టీ మీ బరువు తగ్గడానికి.. మ్యాజికల్‌గా పని చేస్తుంది. మీరు చామంతి టీ తాగితే.. బరువు తగ్గడమే కాదు.. కడుపు ఉబ్బరం, నిద్రలేమి సమస్యలు కూడా దూరమవుతాయి. ఇది బెల్లీ క్రాంప్, ఇరిటేటబుల్ బౌల్ సింర్రోమ్, అజీర్ణం, గ్యాస్ లాంటి జీర్ణ సమస్యలకు చెక్ పెడుతుంది. దీనిలో ఎపిజెనిన్, బిసాబోలోల్ వంటి పదార్థాలు ఉన్నాయి. వీటిని ఎన్నో ఎళ్లుగా నిద్రలేమి సమస్య చికిత్సకు ఉపయోగిస్తున్నారు. మీరు నిద్రపోయే ముందు చామంతి టీ తాగితే.. ప్రశాంతంగా నిద్రపోతారు. మీరు బరువు తగ్గే జర్నీలో ప్రశాంమైన నిద్ర కూడా చాలా అవసరం.

**పుదీనా టీ**.. పుదీనా టీలో యాంటీఆక్సిడెంట్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీరు త్వరగా బరువు తగ్గడానికి తోడ్పడతాయి. ఈ రిఫ్రెషిటీలో కేలరీలు తక్కువగా ఉంటాయి. మీరు నిద్రపోయే ముందు పుదీనా టీ తాగితే.. మీ ఆకలిని అరికడుతుంది. జీర్ణశక్తిని పెంచుతుంది. పుదీనా శరీర ఉష్ణోగ్రతను పెంచడంలో సహాయపడుతుంది, ఇది మన జీవక్రియను మరింత



మెరుగుపరుస్తుంది. ఇది టెన్షన్ తలనొప్పి, సైనస్‌లను కూడా తగ్గిస్తుంది. మీరు బాగా నిద్రపోవడానికి సహాయపడుతుంది. ఈ టీ తాగితే ఒత్తిడి తగ్గుతుంది. ఈ టీ తాగితే.. మీ క్యాలరీలు త్వరగా కరుగుతాయి. తద్వారా మీరు త్వరగా బరువు తగ్గుతారు.

**గ్రీన్ టీ**.. బరువు తగ్గాలనుకునే వారు గ్రీన్ టీ తీసుకుంటే బరువు తగ్గుతారు, ఓవరాల్ హెల్త్ కూడా బాగుంటుంది.బ్లడ్‌లో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండడం, ట్రైగ్లిసరైడ్స్ లెవెల్స్ ఎక్కువగా ఉండడం గుండె జబ్బులకి ప్రధాన కారణాలు. గ్రీన్ టీలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్ ప్రాపర్టీస్ లో డెన్సిటీ కొలెస్ట్రాల్ ఆక్సిడైజ్ అవ్వకుండా చూస్తాయి. గ్రీన్ టీలో క్యాటెచిన్స్ అనే యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి జీవక్రియను పెంచడంలో, కొవ్వు త్వరగా కరగడంలో సహాయపడతాయి. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, గ్రీన్ టీ తాగే వ్యక్తులు ప్లేసిబో సమూహం కంటే 3.3 కిలోల బరువు తగ్గారు. మీరు పడుకునే ముందు తక్కువ కెఫిన్ ఉన్నది తీసుకునేలా జాగ్రత్తపడండి చాలు. బ్లాక్ టీతో పోలిస్తే.. గ్రీన్ టీలో కెఫిన్ స్థాయిలు తక్కువగా ఉంటాయి.

**లావెండర్ టీ**.. లావెండర్ జుట్టు పెరుగడానికి చాలా సహాయపడుతుంది. లావెండర్ టీ బరువు తగ్గడానికి ఎంతో మేలు చేస్తుంది. లావెండర్ టీని నిద్రపోయే ముందు.. తాగితే మీకు చాలా ప్రశాంతంగా ఉంటుంది. ఇది మీరు చక్కగా నిద్రపోయేలా చేస్తుంది.మీకు మంచి నిద్రను అందిస్తుంది. చక్కని నిద్ర.. మీ వెయిట్ లాస్ జర్నీలో చాలా బాగా ఉపయోగపడుతుంది. నిద్రలేమికి కారణమయ్యే.. ఒత్తిడి, ఆందోళనను కూడా దూరం చేస్తుంది. ఈ టీలోని ఎర్తీ టేస్ట్ వెంటనే మనల్ని ప్రశాంతపరుస్తుంది. మనసుకు హాయినిస్తుంది. లావెండర్ టీ వెయిట్ లాస్‌ను ప్రమోట్ చేస్తుంది. ఒబెసిటీ రిస్క్‌ను తగ్గిస్తుంది.

# నేడు వైఎస్ఆర్సీపీ ప్లీనరీ



శ్రీకాకుళం: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా విస్తృత స్థాయి(ప్లీనరీ) సమావేశం శ్రీకాకుళం నగరంలోని 80 అడుగుల రోడ్డు ఆనందమయి పంక్షన్ హాల్లో ఆదివారం ఉదయం 10గంటలకు ప్రారంభం కానుంది. పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ప్లీనరీ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం ఆయన ప్లీనరీ జరిగే వేదిక, భోజన శాల, పార్కింగ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రెండు వేల మందితో ప్లీనరీ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని అంతకుమించి కార్యకర్తలు వచ్చినా ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేశామన్నారు. శాసన సభాపతి సీతారాం, ఇన్చార్జి మంత్రి బొత్స, జిల్లా కు చెందిన మంత్రులు ధర్మాన, సీదిరి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముఖ్యఅతిధులుగా హాజరవుతారని చెప్పారు. జెడ్పీ చైర్పర్సన్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, గౌరవ అతిధులుగా వేదికనలంకరించనున్నారని అన్నారు. కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్లు, క్రియాశీలక కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగే క్లీనరీలో విద్య, వైద్యం, వ్యవసాయం. సంక్షేమం, అభివృద్ధి, నైపుణ్యం, తదితర అంశాలపై ప్రసంగాలు ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం ఆహ్వానితులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశామని చెప్పారు. గడచిన మూడేళ్లలో అక్షరాలా ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రంలోని అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించిన ముఖ్యమంత్రికి ప్లీనరీ సందర్భంగా మరోసారి కృతజ్ఞతలు తెలుపుకునే అవకాశం కలుగుతుందన్నారు. ప్రజల ఆశలకు రూపం ఇచ్చిన ఘనత ఒక్క జగన్మోహన్రెడ్డికే దక్కుతుందన్నారు. వైఎస్ జయంతి రోజు అయిన ఈనెల 8వ తేదీన రాష్ట్ర స్థాయి ప్లీనరీని కూడా విజయవంతం చేస్తామని చెప్పారు. ప్లీనరీ ఏర్పాట్లు పరిశీలించిన వారిలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎంవీపద్మావతి, కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ శిమ్మ రాజశేఖర్, డీసీఎంఎస్ చైర్పర్సన్ ప్రతినిధి సల్లా దేవరాజ్, వీవీఎస్ ప్రకాష్, చందు తదితరులు ఉన్నారు.

# అల్లూరి జిల్లా అభివృద్ధికి కృషి



పాడేరు, (విశాఖ సమాచారమ్): జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఐటిడి ఏ చైర్మన్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు . ఐటిడి ఏ డా . బి ఆర్ అంబేడ్కర్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన 73 వ ఐటిడి ఏ పాలక వర్గ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు . అల్లూరి జిల్లా ఆవిర్భవించిన తరువాత మొట్ట మొదటి ఐటిడి ఏ పాలక వర్గ సమావేశాన్ని నిర్వహించారు . గత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలు తీసుకున్న చర్యలను ముందుగా సభకు వివరించారు . వైద్య , విద్య , అటవీ శాఖ , రహదారులు నిర్మాణాలుపై ప్రధానంగా చర్చించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏజెన్సీలో రూ .230 కోట్ల వ్యయంతో జల్ జీవన్ మిషన్లో తాగునీటి పథకాలు నిర్మించి ప్రతి గిరిజన గ్రామానికి తాగునీటి సదుపాయం కల్పిస్తామని చెప్పారు . రూ .100 కోట్ల ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంటుకింద అభివృద్ధి పనులు చేపడతామన్నారు . వి.మాడుగుల దేవా పురం రహదారి నిర్మాణానికి మంజూరు ఉత్తర్వులు జారీ చేసామన్నారు . ఏజెన్సీలో రహదారులు నిర్మాణానికి అటవీ శాఖ అధికారులు మంచి సహకారం అందిస్తున్నారని అన్నారు .

మలేరియా మందులు , డెంగ్యూ కిట్లు , టైపాయిడ్ నివారణ మందు పూర్తి స్థాయిలో అందుబాటు ఉంచాలని అధికారులను ఆదేశించారు . జిల్లా ఆసుపత్రిలో వారానికి రెండు రోజులు కుటుంబ నియంత్రణ అపరేషన్లు నిర్వహించడానికి చర్యలు చేపట్టామని చెప్పారు . ప్రతీ మండలం కేంద్రంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు . అనిల్ నీరుకొండ ఆసుపత్రి నిర్వహించినటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకున్నామన్నారు . అధికారులు రాష్ట్ర స్థాయిలో పలుకుబడి ఉపయోగించుకుని నుండి బదిలీ చేయించుకోవడం సరికాదన్నారు . ప్రాథమిక జిల్లా పరిషత్ అధ్యక్షులు జె . సుభద్ర మాట్లాడూ ఆరోగ్య కేంద్రాలలో పూర్తి స్థాయిలో మందు ఉంచాలని చూచించారు . మండల విద్యాశాఖాధికారుల పోస్టులను భర్తీ చేయాలని చెప్పారు . కోవిడ్ కారణంగా గత రెండేళ్ల నుండి మన్యంలో విద్య సక్రమంగా సాగ సేకరించి అటవీ ఉత్పత్తులను అటవీ లేదన్నారు . గిరిజనులు ప్రాంతంలో రోడ్డు పక్కన చిన్న చిన్న దుకాణాలు పెట్టి విక్రయించు కోవడానికి అటవీ శాఖ అధికారులు అభ్యంతరం పెట్ట వద్దని అనిల్ నీరు కొండ ఆసుపత్రిపై సూచించారు . చర్యలు తీసుకోవాలన్నారు . అరకు పార్లమెంటు సభ్యురాలు కొయ్యూరు మండలం వెలగలపాలెం , కొత్తపాలెం గ్రామాల తాగునీటి పథకాలను మరుమ్మతులు చేయాలని సూచించారు . ఆశా వర్కర్లకు తగిన శిక్షణ అందించాలని సూచించారు . క్షేత్రస్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు .

పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్య లక్ష్మి మాట్లాడుతూ పలకజీడి మఠభీమవరం పరిధిలోని గిరిజనులకు వైద్య సేవలందించడానికి పలకజీడి గ్రామంలో మిని పి.హెచ్ . సిని ఏర్పాటు చేయాలని సూచించారు . ఆశా కార్యకర్తల వద్ద చర్మ వ్యాధులకు ఆయింటుమెంట్లు , చిన్నపిల్లల సిరప్లు అందుబాటులో ఉండటం లేదన్నారు . మూడు కిలోమీటర్ల పరిధిలోని పాఠశాలలు ఎ ఏవైనా పాఠశాలలను విలీనం చేసారని ప్రశ్నించారు . కొత్తగా వేసిన 15 వేల కాఫీ ప్లాంటేషన్లకు రైతులకు చెల్లింపు చేయలేదని గిరిజన రైతులు ఫిర్యాదులు చేస్తున్నారని అన్నారు . అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ మాట్లాడుతూ అరకు డిగ్రీ కళాశాలలో లెక్చరర్లపోస్టులు అన్ని ఖాళీగా ఉన్నాయని , భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు . అధికారులు గ్రామాలకు వెళ్లి నపుడు స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలన్నారు . డుంబ్రిగుడ మండలం పరిశీల వంతెన నిర్మాణం చేపట్టాలని చెప్పారు . ఐటిడి ఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ మాట్లాడుతూ . తాగునీటి పథకాలు నిర్మాణా ఏజెన్సీలో 72 సోలార్ చేపడుతున్నామని అన్నారు . తాగునీటి తాగునీటి పథకాల నిర్మాణాలకు రివాల్వింగ్ ఫండ్ మంజూరు చేస్తామన్నారు . జిల్లా ఏర్పడిన తరువాత ఐటిడి ఏ బైలాను అల్లూరి సీతారామ రాజుగా మార్పు చేస్తున్నట్లు తీర్మానం ప్రవేశ పెట్టారు . మే నెలలో నిర్వహించిన మోద కొండ జాతరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి రూపాయలు నిధులు విడుదల చేసిందన్నారు . పార్లమెంటు సభ్యులు విజయ నిధులులతో సాయి రెడ్డి ఎంపి నిధుల 15 లక్షలు జి.మాడుగుల మండలం ముర్మతి నుండి జిలుగుల గొయ్యి వరకు 4 " రూ .

రహదారి నిర్మాణానికి మంజూరు చేసారని అన్నారు . అక పార్లమెంటు సభ్యులు గొడ్డేటి మాధవి చింతపల్లి మండలం లంబసి చెరువుల వెనం అభివృద్ధికి రూ .20 లక్షలు మంజూరు చేసారన్నారు . కార్ చైర్మన్ క బుల్లి బాబు మాట్లాడుతూ . యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు . ఏకలవ్య పాఠశాలలో పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను సిబ్బందిని నియమించాలన్నారు . మణికుమార్ , ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ వి . అభిషేక్ , ఐటిడిఏ ఎపిఓ ఎం . వేంకటేశ్వరరావు , గిరిజన సంక్షేమ శాఖ డి డి సి ఎ డిఇఓ డా.రమేష్ , జిల్లా వైద్యాధికారి డా . జిల్లా వైద్యాధికారి డా . లీలా ప్రసాద్ , గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ డి వి ఆర్ ఎం రాజు , జిల్లా పంచాయతీ అధికారి పి ఎస్ కుమార్ , 11 మండలాల జెడ్పిటిసిలు , ఎంపిపిలు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కళింగ కోమట్ల అన్నదానానికి అభినందన



శ్రీకాకుళం : సమాజానికి స్ఫూర్తి నిచ్చే గొప్ప కార్యక్రమం కళింగ కోమట్లు చేపట్టిన నిత్యాన్నదానమని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు.

ధర్మాన కృష్ణదాస్ అన్నారు. నగర కళింగ కోమటి సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న నిత్య అన్నదానం వరుసగా 300వ రోజు కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన ఆయన అనంతరం మాట్లాడుతూ సొంత లాభం కొంత మానుకుని పరుల కోసం పాటుపడవోయ్, దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అనే గురజాడ కవితకు కళింగ వైశ్యులు చేతల్లో చూపారని అన్నారు. కళింగ వైశ్య పట్టణ కార్యదర్శి కోరాడ రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘ కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు, రాష్ట్ర అధ్యక్షులు కోణార్క్ శ్రీను, అందవరపు ప్రసాద్, సంతోష్, రమేష్, నాగరాజు, శంకర్, రామ, బాబ్జీ, సర్వేశ్వరరావు, మోహన్ తదతరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చండి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలో వున్నమామిడిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తమ పిల్లల్ని చేర్చాలని ఇంటింటికి వెళ్లి ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు కె.వి రమణ, కోటేశ్వరరావు, గోపికృష్ణ, వెంకటలక్ష్మి, సూర్యనారాయణ, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఉప్పులూరి నాగలక్ష్మి శనివారం కోరారు. ఆ ఈ సందర్భంగా వారు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య తో పాటు పోషక విలువలతో కూడిన జగనన్న గోరుముద్ద ఆహారం, స్కూల్ బ్యాగ్, బెల్టు, యూనిఫార్మ్, బూట్లు తదితర జగనన్న విద్యా కానుకలు, అమ్మ ఒడి తదితరు ఎన్నో సదుపాయాలు ఉన్నాయని వాళ్ళు వివరించారు.

# చోడవరంలో తెదేపా నిరసన



చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం మండలంలో ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర తెలుగుదేశం నాయకులు ఆర్టీసీ బస్సులు ధరలు తగ్గించమని నిరసన తెలుపుతున్నారు అందులో భాగంగా ఈరోజు ఉదయం 10 గంటలకి ఆంధ్ర రాష్ట్రం తెలుగుదేశం మేరకు పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలకు వ్యతిరేకముగా నిరసనగా వెంటనే పెంచిన చార్జీలు తగ్గించమని డిమాండ్ చేస్తూ చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద శాంతియుతంగా నిరసనలు ప్రదర్శనలు తర్వాత ఆర్టీసీ అధికారులకుమెమోరెండేషన్ ఇచ్చి ఈ కార్యక్రమం జయప్రదముగా జరిగినది ఇదేవిధంగా రావికతం కూడా వ్యతిరేకిస్తూ నిరసనలు తెలిపారు ఈ కార్యక్రమంలో జి పెదబాబు రైతు సంఘం ఉపాధ్యక్షుడు నాయుడు చోడవరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు భక్తులు తాతయ్య బాబు ఇంకా చాలామంది కార్యకర్తలు పాల్గొన్నారు

# కూర్మావతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ జగన్నాథుడు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జగన్నాథ స్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే గూడ్స్ షెడ్ వద్దనున్న ఇంద్రద్యుమ్న మందిరంలో కొలువైన శ్రీ సుభద్ర బలబద్ర సమేత జగన్నాథ స్వామి వారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారు కూర్మావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ స్వామి వారికి సుప్రభాత సేవ చేసి తో పాటు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు,ఆలయ ఈవో జివి రమాబాయి ఆలయం వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన ఏర్పాట్లును పర్యవేక్షించారు.

# వాహనమిత్రకూ కోతలు.... కొణతాల



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేకపోవడం వల్ల నవరత్నాలకు కోతల మొదలయ్యేయని అనకాపల్లి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అమ్మ ఒడి పథకానికి భారీ కోతలు విధించి లబ్ధిదారుల సంఖ్యను కుదించి అంక్షలు విధించి ఏ విధంగా సంఖ్యను తగ్గించారో అదే విధంగా వాహన మిత్ర పథకం లబ్ధిదారులకు కుదించే కసరత్తు వైసీపీ ప్రభుత్వం మొదలు పెట్టిందని ప్రభుత్వం కొత్తగా విధించిన నిబంధన వల్ల ఆటో డ్రైవర్లలో ఆందోళన మొదలైందని వెంకటరావు అన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం మూడు పర్యాయాలు పదివేలు చొప్పున వారి బ్యాంక్ ఎకౌంట్లకు జమ చేసిందని ఈ ఏడాది ఇవ్వాల్సిన వాహన మిత్ర జాబితాలో పేర్లు లేకపోవడంతో విచారణ చేయగా డ్రైవింగ్ లైసెన్సులకు ఆధార్ లింకు కాలేదని అధికారులు చెప్తున్నారని మూడేళ్లు వరుసగా ఇచ్చిన ప్రభుత్వానికి అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడే ఎలా వచ్చిందని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తపరుస్తున్నారని వెంకటరావు తెలిపారు. దీన్ని బట్టి చూస్తే ఈ ఏడాది చాలామంది వాహన మిత్ర లబ్ధిదారులకు మొండి చెయ్యి చూపించే పరిస్థితి కనపడుతుందని ఆటోలు, టాక్సీ, మ్యాక్సీ, క్యాబ్ లు కలిగిన డ్రైవర్లకు వాటి నిర్వహణ కోసం వైయస్సార్ వాహన మిత్ర పథకం కింద ప్రతి ఏటా వారి ఖాతాల్లో 10 వేలు చొప్పున ప్రభుత్వం జమ చేస్తుందని ఈ పథకం కింద 2019-20 లో 2.36 లక్షల మందికి 2020-21లో 2.73 లక్షల మందికి ఇచ్చారని 2021-22 సంవత్సరానికి వచ్చేసరికి 19 వేలు మంది లబ్ధిదారులను తగ్గించి 2.54 లక్షల మందికి మాత్రమే వాహన మిత్రను ఇచ్చారని వెంకటరావు తెలిపారు. 2022-23 కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ క్యాలెండర్ ప్రకారం జూలై నెలలో వాహన మిత్ర కింద 10 పదివేలు చొప్పున ఇవ్వవలసి ఉందని రాష్ట్రంలో 6.4 నాలుగు లక్షలు ఆటోలు టాక్సీలు, మ్యాక్స్ క్యాబ్లు 28 వేలు మోటార్ క్యాబ్లు 77 వేలు, కలిపి దాదాపుగా 7.5 లక్షలు వాహన డ్రైవర్లు వాహన మిత్రకు అర్హులు కాగా ఇప్పటివరకు సగటున 2.5 లక్షల మంది డ్రైవర్లకు మాత్రమే నగదు జమ చేస్తుందని తక్కిన 5 లక్షల మంది డ్రైవర్లకు మొండి చేయి చూపుతున్నారని వెంకటరావు వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు.

# విద్యా రంగంలో అగ్రగామిగా నిలపాలి



పార్వతీపురం: ప్రస్తుత విద్యా సంవత్సరంలో జిల్లాలో అన్ని పాఠశాలలు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. విద్యా సంస్థలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండాలని, విద్యార్థులు సంతోషంగా, ఆనందంగా పాఠశాలలకు రావాలని ఆయన సూచించారు. పదవ తరగతి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సత్కారాలు చేయాలని ఆయన పేర్కొన్నారు. విద్యా సంవత్సరం, నాడు నేడు పనులపై మండలాలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ను శనివారం నిర్వహించారు. మన్యం జిల్లాలో విద్యా సంస్థలు ఆదర్శంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రామాణిక విద్య అందించడంలో ఉపాధ్యాయులు చొరవ చూపాలని పిలుపునిచ్చారు. 2023 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలలో పార్వతీపురం మన్యం జిల్లా అగ్రస్థానంలో నిలవాలని ఉద్బోధించారు. చిన్నారులకు ఒత్తిడి లేని విద్యను అందిస్తూ మంచి ప్రేరణ కల్పించాలని అన్నారు. విద్యార్థులను మానసికంగా, భౌతికంగా తయారు చేసి విజయ పథంలో నడిపించాలని ఆయన చెప్పారు. విద్యా రంగంలో అగ్రగామిగా నిలపాలని ఆయన చెప్పారు. అంగన్వాడీ నుండి ప్రీ ప్రైమరీ, ప్రీ ప్రైమరీ నుండి సెకండరీ, హయ్యర్ సెకండరీ పాఠశాలలుగా మార్పు జరిగిందని తదనుగుణంగా విద్యా బోధనకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పాఠశాలలు బాగా నడుపుటకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల భవనాల పరిస్థితి గమనించాలని, ప్రమాదకరంగా ఉంటే తెలియజేయాలని ఆయన ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్వహణపై దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు. అందుకు అవసరమైన సామగ్రి ముందుగా సమకూర్చుకోవాలని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు, యునిఫారాల పంపిణీ అంశాలపై దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు. ప్రథమ చికిత్స కిట్లు, డిజిటల్ తరగతి గదుల నిర్వహణ, ఆహార పదార్థాల తయారీ సామగ్రి సిద్ధంగా ఉన్నదీ లేనిదీ పరిశీలించాలని ఆయన ఆదేశించారు.

**నాడు నేడు క్రింద 350 పనులు**

జిల్లాలో నాడు నేడు కార్యక్రమం క్రింద 350 పనులు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఇసుక, సిమెంట్, ఇతర సామాగ్రికి వెంటనే ఇండెంట్ సమర్పించాలను ఆయన ఆదేశించారు. ఇండెంట్ సమర్పించడంలో జాప్యం చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. కేవలం 45 పాఠశాలలు మాత్రమే ఇండెంట్ సమర్పించారని అన్నారు. ఇతర పనులు వేగవంతంగా ప్రారంభించాలని ఆయన ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో పనులపై సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి గొల్లా వరహాలును ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యా శాఖ అధికారి పి. బ్రహ్మాజీ రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ అధికారి జె. శాంతీశ్వర రావు, పంచాయితీ రాజ్,ఆర్. డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారులు విజయ కుమార్, ప్రభాకర రావు, ప్రజా ఆరోగ్య శాఖ ఉప కార్యనిర్వహక ఇంజినీర్ విజయ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జైతవరంలో నూతన పెన్షన్లు పంపిణీ



చోడవరం, (విశాఖ సమాచారమ్): టిడిపి కార్యకర్తలకు పెన్షన్ పంపిణీ చేసిన ఉప సర్పంచ్ ఈర్లీ చైతన్య: చిడికాడ మండలంలోని జైతవరం గ్రామ సచివాలయంలో నూతనంగా మంజూరైన పెన్షన్లను ఉప సర్పంచ్ ఈర్లీ చైతన్య పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గౌరవ ఉపముఖ్యమంత్రి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సహకారంతో నూతనంగా పార్టీలకు అతీతంగా టిడిపి కార్యకర్తలకు కూడా పెన్షన్ల మంజూరు చేసిన ఘనత సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిది అన్నారు. ప్రతి పేదవాడు సంతోషంగా ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్ష ఆయన కోరిక అన్నారు. పంచాయతీ కార్యదర్శి పి గోపి విఆర్వో గౌరీ శంకర్ కే .నవీన్. మంచాల మోడల్ స్కూల్ కమిటీ చైర్మన్ కురచా రామకృష్ణ. సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గ్రామంలో ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# విదేశీ వ్యర్థాలను దిగుమతి చేసుకుంటున్న పాకిస్థాన్



పాకిస్థాన్ దేశం విదేశాలకు 'చెత్త కుండీ'లా మారిపోతుందా..? విదేశాల నుంచి భారీగా వ్యర్థాలను సేకరిస్తుందా..? ఏయే దేశాల నుంచి వ్యర్థాలను తెచ్చుకుంటోంది..? ఆ వ్యర్థాలను ఏం చేయబోతుంది..? ఇలాంటి ఆసక్తికర విషయాలు ఇప్పుడు నెట్టింట్లో హాట్ టాపిక్ గా మారాయి. అయితే తమ దేశానికి ఇంత పెద్ద మొత్తంలో వ్యర్థాలు దిగుమతి అవుతున్న విషయం అక్కడి కొందరు ప్రజాప్రతినిధులకు కూడా తెలియకపోవడం ఆశ్చర్యకరం. అంతేకాకుండా పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఇలాంటి వ్యర్థాల సేకరణతో ప్రజలకు ఆరోగ్య సమస్యలు తీవ్రమవుతున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ మేరకు పాకిస్తాన్ పార్లమెంట్ లో ఓ చట్టసభ్యుడు ఈ విషయంపై ఆక్రోశం వెల్లగక్కాడు.

సూర్య నటించిన సింగం-3 సినిమాలో విలన్ ఆస్ట్రేలియా నుంచి వ్యర్థాలను ఇండియాకు తరలిస్తారు. ఇందుకోసం ఓ సముద్రం ఒడ్డున డంప్ యార్డును ఏర్పాటు చేస్తారు. అయితే ఈ డంప్ యార్డ్ నుంచి వచ్చిన విష పదార్థాలతో కొంత మంది పిల్లలు మరణిస్తారు.

భవిష్యత్ లో పాకిస్తాన్ లో ఇలాంటి మరణాలే జరుగుతాయనే విధంగా పార్లమెంట్ లో ఓ సభ్యుడు ఆందోళన వ్యక్తం చేశాడు. పలు విదేశాల నుంచి వ్యర్థాల దిగుమతి పట్ల పాకిస్తాన్ ఎన్నడూ అభ్యంతరం చెప్పదని సంబంధిత రాష్ట్రాలు శాఖలు దీనిని అడ్డుకునేందుకు ప్రయత్నించవని ఆయన అన్నాడు.

ఈ సమయంలో పాకిస్తాన్ చెత్తకుండీలా మారుతోందా..? అన్న ప్రశ్నకు పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సమాధానం ఇచ్చింది. దేశంలో ఏటా 30 మిలియన్ టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని ఇదే సమయంలో 80 టన్నులు వ్యర్థాలు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని తెలిపింది. సౌదీ అరేబియా కెనడా యూకే జర్మనీ ఇటలీ వంటి దేశాల నుంచి ఎక్కువగా వర్థాలు వస్తున్నాయని తెలిపింది.

అయితే ఇన్ని వ్యర్థాలు దేశంలో వచ్చిపడడంతో ఇక్కడి ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని దీంతో విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని ఆందోళన చేశారు. అభివృద్ధి చెందిన దేశాలకు పాకిస్తాన్ ప్రభుత్వం ఓ డంప్ యార్డుగా మారిందని అంటున్నారు.దేశంలో ఏ మూల చూసినా వ్యర్థాలే కనిపిస్తున్నాయని అంటున్నారు.

అయితే ఇలా విదేశాల నుంచి వ్యర్థాలను దిగుమతి చేసుకోవడం వెనక పెద్ద కారణమే ఉందని అంటున్నారు. ఈ వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి బంగారాన్ని ఉత్పత్తి చేస్తోందని 'ఎక్స్ ప్రెస్ ట్రిబ్యూన్' పేర్కొంది. అమెరికా బ్రిటన్ వంటి దేశాల నుంచి ఏటా 80 వేల టన్నులను దిగుమతి చేసుకొని వాటితో బంగారం కాపర్ అల్యూమినియం ఖనిజాలను ఉత్పత్తి చేస్తోందని తెలుపుతోంది. కానీ ఈ భారీగా వ్యర్థాలను దిగుమతి చేసుకోవడంతో ఈ ప్రాంత పర్యావరణం దెబ్బతింటోందని 'ఎక్స్ ప్రెస్ ట్రిబ్యూన్' తెలిపింది.

# వాల్టప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విజయకృష్ణ ఎన్నిక

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సనల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (వాల్టప్) రాష్ట్ర కమిటి ప్రధాన కార్యదర్శిగా కాకినాడకు చెందిన ప్రముఖ ఇంజినీర్ కమ్మల విజయరామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల గుంటూరులో జరిగిన రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో ఎన్నికలు జరిగాయి. రాష్ట్రం నలుమూలల నుండి లైసెన్స్ ఇంజినీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై శనివారం నగరానికి విచ్చేసిన విజయకృష్ణకు మిత్రబృందం ఘనంగా స్వాగతం పలికారు. విజయకృష్ణ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఈ రంగంలో విశేష కృషి చేయడమే కాక అనేక సమస్యల పట్ల అవగాహన చేసుకోవడం మరియు వాటి పరిష్కారానికి సంఘంతో సంఘటితంగా కృషి చేయడం వల్ల పరిష్కారానికి నోచుకోవడం జరిగిందన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సనల్ కన్సలింగ్ ఇంజనీర్‌గా మరియు బిల్డర్‌గా వృత్తిని కొనసాగిస్తూ అనేక పదవులను చేబట్టి విజయవంతంగా పూర్తి చేయడం, వాటి నుండి గడించిన అనుభవంతో



రాష్ట్రస్థాయి ప్రఖ్యాతిగాంచిన ప్రధాన కార్యదర్శి పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని చెప్పారు. క్రెడాయ్ బిల్డర్స్ అసోసియేషన్ నందు కార్యవర్గ సభ్యునిగా, సంయుక్త కార్యదర్శిగా మరియు జనరల్ సెక్రటరీగా గత నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతూ పన్నెండు సంవత్సరాలుగా అన్ని సంఘాలతో మమేకమై ఎంతో అనుబంధం సాధించానని, భవన నిర్మాణ అనుమతుల కోసం ఎదురయ్యే సమస్యలు మరియు భవన నిర్మాణ సమయంలో ప్రజలు, బిల్డర్స్‌కి అనేక సూచనలు, సలహాలతో సమస్యల పరిష్కారానికి వారధిగా పనిచేసానని, ఆ అనుభవంతో ఈ రాష్ట్రస్థాయి పదవికి మరింత గౌరవం తెచ్చే విధంగా కృషి చేస్తానని చెప్పారు.

సివిల్ ఇంజినీర్లు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలన్న రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస కుమార్ సూచనలను అమలులోకి తీసుకురావడానికి తప్పక కృషి చేస్తానని చెప్పారు. ఈ సంఘ అభివృద్ధితో పాటు సభ్యుల సమస్యలను రాష్ట్ర కమిటీకి మరియు ప్రభుత్వ అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకువెళుతూ వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. సివిల్ ఇంజినీర్లు స్వశక్తితో ఉపాధి పొందుతూ ఎంతో మందికి జీవనోపాధిని కల్పిస్తున్నారని, అటువంటి వారికి ప్రభుత్వపరంగా చేయూతనిస్తే నిర్మాణరంగ అభివృద్ధికి మరింత దోహదపడిన వారమవుతామని విజయకృష్ణ అభిప్రాయం విజయకృష్ణ అభిప్రాయం వ్యక్తం చేసారు. క్రెడాయ్ మరియు లైసెన్స్ ఇంజినీర్స్ అసోసియేషన్ సభ్యులు విజయకృష్ణను అభినందించిన వారిలో ఉన్నారు.

# శాంసంగ్ వివాదాస్పద క్యూఆర్ కోడ్: చెలరేగిన అల్లర్లు



పాకిస్తాన్లో అల్లర్లు చెలరేగాయి. మహ్మద్ ప్రవక్తపై కించపరిచే క్యూఆర్ కోడ్ రూపొందించారని శాంసంగ్ కంపెనీపై స్థానికులు మండిపడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. పాకిస్తాన్లో దైవ ధూషణకు అక్కడి చట్టం తీవ్ర నేరంగా పరిగణిస్తుంది. గతంలో శ్రీలంకకు చెందిన ఓ వ్యక్తి గత డిసెంబర్లో ప్రవక్తకు వ్యతిరేకంగా మాట్లాడినందుకు సియాల్ కోట్ లో మూక హత్యకు గురయ్యాడు.

అయితే ఇప్పుడు శాంసంగ్ పై ఎలాంటి చర్యలు తీసుకుంటారోనన్న ఉత్కఠ నెలకొంది. కానీ ఇప్పటికే కొరియన్ కంపెనీ అంతర్గత దర్యాప్తునకు ఆదేశిస్తున్నట్లు తెలిపింది. అతేకాకుండా సంఘటన నేపథ్యంలో పాకిస్తాన్ కు క్షమాపణలు చెబుతున్నట్లు శాంసంగ్ తెలిపింది.

కరాచీలోని స్టార్ సిటీ మాల్ లో ఇన్ స్టాల్ చేసిన ఓ వైఫై డివైజ్ కారణంగా ఈ మత రచ్చ మొదలైంది. దీంతో కొందరు నిరసనకారులు ఈ మాల్ వద్దకు వచ్చి ఆందోళన చేశారు. అయితే ఇదే సమయంలో శాంసంగ్ తీసుకొచ్చిన క్యూ ఆర్ కోడ్ మహ్మద్ ప్రవక్త ను కించపరిచే విధంగా ఉందని కొందరు ఆరోపిస్తున్నారు. దీంతో గొడవ మరింత పెద్దదైంది. నిరసన కారులు శాంసంగ్ కు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. కొందరు రెచ్చిపోయిన మాల్ పై దాడి చేశారు. ఈ ఘటనలో కొందరికి గాయాలయ్యాయి.

ఈ విషయం పోలీసులకు చేరడంతో వారు మాల్ దగ్గరికి చేరుకున్నారు. ఆ తరువాత ప్రాథమిక దర్యాప్తు చేసి 27 మంది శాంసంగ్ ఉద్యోగులను అదుపులోకి తీసుకున్నారు. అయితే దాడికి పాల్పడింది తెహ్రీక్ -ఈ-లబ్బాయికి చెందిన సభ్యులను గుర్తించారు. కానీ వారిని అరెస్టు చేయలేదు. ఎందుకంటే ఇక్కడ దైవదూషణకు సంబంధించిన చట్టం పకడ్బందీగా ఉంటుంది.

మహ్మద్ ప్రవక్తకు సంబంధించిన ఎవరైనా వ్యతిరేకంగా మాట్లాడితే శిక్షలు దారుణంగా ఉంటుంది. వారి నేర ప్రకారం జరిమానాతో పాటు కఠినంగా శిక్షను అమలు చేశారు. అయితే ఆందోళన కారులు తమ దైవాన్ని ధూషించారని ఆరోపిస్తున్న నేపథ్యంలోవారిని అరెస్టు చేయనట్లు తెలుస్తోంది.

ఇదిలా ఉండగా ఈ సంఘటపై కొరియన్ కంపెనీ రియాక్టయింది. మహ్మద్ ప్రవక్తను కించపరిచిందన్న ఆరోపణలకు క్షమాపణలు చెబుతున్నట్లు ప్రకటించింది. ఇక తప్పు ఎక్కడ జరిగిందో తెలుసుకునేందుకు అంతర్గత దర్యాప్తు చేపట్టింది. ఒకవేళ కావాలనే తప్పు చేసినట్లు నిర్ధారణ అయితే చర్యలు తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. అయితే మతపరమైన భావాలపై తటస్థంగా ఉంటామని పేర్కొంది. ఈ విషయాన్ని శాంసంగ్ ట్విట్టర్ ద్వారా తెలియజేసింది.

# చైల్డ్ ఫండ్ ఆధ్వర్యంలో ఫ్యాన్లు,డ్రాయింగ్ పుస్తకాలు పంపిణీ



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ పరిసర ప్రాంతాలలో వెనుకబడిన కుటుంబాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలనే సంకల్పంతో చైల్డ్ ఫండ్ ఇంటర్నేషనల్ సంస్థ పని చేస్తుందని ఆసంస్థ ప్రోగ్రాం ఆఫీసరు లక్ష్మీపతిరావు అన్నారు.దీనిలో భాగంగా అంగన్వాడీ సెంటర్లకు, పాఠశాలలకు ఫ్యాన్లు అందించడం జరిగిందన్నారు.అలాగే చిన్నారులకు డ్రాయింగ్ పుస్తకాలు,కలర్ పెన్సిల్స్,రంగులు, బ్రెషలు, మాస్కులు అందజేయడం జరుగుతుందన్నారు.దీనిలో భాగంగా కాకినాడ అర్బన్ రేచర్లపేటలో గల 66,67,68,69, అంగన్వాడీ సెంటర్లలో సౌభాగ్యవతి, ఎం.సత్యవేణి, సుగుణ, రత్నంలకు అందజేసారు. అలాగే సిబిఎం పాఠశాల ఉపాధ్యాయులు ఎ.అప్పారావు, సుమిత్రలకు అందజేసారు.ఈ కార్యక్రమంలో సంస్థ కమ్యూనిటీ మొబలైజర్ రత్న కుమారి,ఫెసిలిటేటర్ ఇవివి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.

మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.




## కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.

మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.

అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)

9-3-16, పిఠాపురం కోలని,

విశాఖపట్నం- 530003

ఫోన్: 8247526179

## రవికుమార్ సేవలు ప్రశంసనీయం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి బి రవికుమార్, సూపర్వైజర్ కే మేరీ కుమారి, బదిలీ కావడంతో మార్కెట్ యార్డ్ కార్యాలయంలో అభినందన , వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు పలకా యశోద రవి, జిల్లా అగ్రి ట్రే డ్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ బి రవికుమార్, కెవి సత్యనారాయణ, వీరిని ఘనంగా పూలమాలతో సత్కరించి మెమెంటో బహూకరించారు, అధ్యక్షురాలు యశోద మాట్లాడుతూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కార్యదర్శి రవికుమార్, సూపర్వైజర్ మేరీ కుమారి, కమిటీ అభివృద్ధి కొరకు చేసిన సేవలను కొనియాడారు. ఈసమావేశంలో ఉపాధ్యక్షులు కరక సోమినాయుడు, సభ్యులు నీటి పల్లి లక్ష్మి, మర్రిపల్లి శోభ, బొబ్బిలి శ్యామల, ఈగల నూక రత్నం, దాడితులసి ,లక్ష్మి , బొడ్డు అచ్చి రాజు, పిట్ట అప్పలరాజు, తెరపల్లి నాగ సంతోష్ కుమార్, దాడి కుమార్ రాధాకృష్ణ, ఒమ్మి మోదినాయుడు, విజయ్ కుమారి, గుండా రమేష్ గుప్తా, గొంతిన శివ, వర్తకులు, కొలగార్లు, హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్కిరెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడండి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని అక్కిరెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాల స్థలం స్వాహా చేసేందుకు మండల వైకాపా నాయకులు కుట్ర పన్నారని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు.మంత్రి గుడివాడ అమర్నాథ్ అండతో అక్కిరెడ్డి పాలెం గ్రామంలో భూకబ్జాలు జరుతు న్నాయని ఆరోపించారు.పాఠశాల అభి వృద్ధి చెందడం వైకాపా నాయకులకు ఇష్టంలేదని అన్నారు.పాఠశాల స్థలం మార్చితే తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ రోజు అనకాపల్లి మండలం, అక్కిరెడ్డిపాలెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని తల్లిదండ్రులు కమిటీ సభ్యులతోకలిసిపరిశీలించారు.తెలుగుదేశం పార్టీ హయాంలో అక్కిరెడ్డిపాలెం పాఠశాల క్లాసుల సంఖ్య పెంచామని,ఇప్పుడు ఐతే వైసీపీ నేతలుఏకంగా పాఠశాలనే మింగేద్దామని కుట్ర పన్నుతున్నారని అన్నారు. 3ఎకరాలు సువిశాలమైన స్థలం వదిలేసి ఇరుకు స్థలంలో పాఠశాలను కడతాను అని అనడం దారుణం అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


**విశాఖ సమాచారమ్**

**చదవండి**

**చదివించండి**

**సెల్:**

**9393949345**

**8247526179**



**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రకటన నెం. WAT-TRS-OT-05-2022-23

పని పేరు మరియు ప్రదేశం: ఎలక్ట్రిక్ లోకోషెడ్/విశాఖపట్నం వద్ద 2 నెంబర్లు CIC తయారీ గ్యాస్ క్రోమాటోగ్రాఫ్ ఇన్స్ట్రుమెంట్స్ మోడల్ నెం. GC 2010 LC TOGA, 2 సంవత్సరాల కాలంపాటు వార్షిక నిర్వహణ కాంట్రాక్టు.

టెండరు విలువ: ₹ 2,40,465/-, బయానా: ₹ 4,800/-, టెండరు ఫారం ఖరీదు: ₹ 1,180/-, పని పూర్తి చేయు కాలం: 2 (రెండు) సంవత్సరములు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయము: 20.07.2022న 1500 గంటలకు

పూర్తి సమాచారం లభించు వెబ్సైట్: http://www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (TRS), విశాఖపట్నం

PR-247/N/22-23



**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ఇ-టెండరు ప్రకటన నం. SNTPVSKP OTEIIDAUTO0322, తేదీ. 22.06.2022

పని పేరు : ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్లో గోపాలపట్నం (GPT), పెందుర్తి (PDT), కొత్తవలస (KTV), కంటకాపల్లి (KPL), అలమండ (ALM), మరియు కోరుకొండ (KUK) పేర్లు కలిగిన ఆరు స్టేషన్ల వద్ద ప్రస్తుతమున్న ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ యొక్క మోడిఫికేషన్ చేయుటతోపాటు కంటకాపల్లి (KPL), అలమండ (ALM), మరియు కోరుకొండ (KUK) స్టేషన్లు కొరకు హట్ స్టాండ్ బై ఏర్పాటుచేయుట.

పని విలువ సుమారు : ₹ 3,40,44,423/-, EMD : ₹ 3,20,200/-, పని పూర్తి చేయు కాలం : 06 నెలలు.

టెండరు ముగింపు & తెరచు తేదీ & సమయం : 14.07.2022 న 1200 గంటలకు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు/కొరియర్/ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పైన - టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్సైట్ నందు లభ్యమౌను.

సూచన : విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/ సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 7 (ఏడు) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహా ఇవ్వబడినది.

డిప్యూటీ చీఫ సిగ్నల్ టెలికాం & ఇంజనీరు/ ప్రాజెక్టు/విశాఖపట్నం

PR-38/CF/22-23



**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రకటన నెం. eT-BR-WAT-03-2022, తేదీ. 27.06.2022

పని పేరు: వాల్తేరు డివిజన్లో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు (బ్రిడ్జి) వాల్తేరు వారి పరిధిలో విజయనగరం-విశాఖపట్నం దువ్వాడ మరియు సింహాచలం నార్త్-విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ సైడింగ్ లైన్లు మధ్యన మేజర్ స్టీల్ గిర్డర్ వంతెన నెం. 1553 అప్, 1553 డౌన్, 1554 అప్, 1554 డౌన్, హౌరా ఫ్లై ఓవర్-I హౌరా ఫ్లై ఓవర్-II, MAS ఫ్లై ఓవర్-I, MAS ఫ్లై ఓవర్-II, 752 SDG, 747A, VSP-2 అప్, VSP-2 డౌన్, VSP-8 అప్, VSP-8 డౌన్, VSP-13 అప్, VSP-13 డౌన్, VSP-14 అప్, VSP-14 డౌన్, VSP-24 మరియు VSP-25 మరియు రాయపూర్-విజయనగరం RV లైను పైన వంతెన నెం. 590 అప్, 598 అప్ తెరుబలి-రాయగడ స్టేషన్లు మధ్యన మరియు కోరాపుట్-రాయగడ KR లైను పైన వంతెన నెం. 137, 156లకు సైడ్ కాలిబాట ఏర్పాటు చేయుట.

సుమారు పని విలువ: ₹ 4,53,93,221.54, బయానా: ₹ 3,77,000/-, పని పూర్తి చేయు కాలం: 12 (ఆరు) నెలలు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 21.07.2022న 1330 గంటలకు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్సైట్ నందు లభ్యమౌను.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహాఇవ్వటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-246/N/22-23


## అల్లూరి పుట్టిన గ్రామం పాండ్రంకి ని సందర్శించిన సిపిఎం నాయకులు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతారామ రాజు 125 జయంతి ఉత్సవాలు సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి శ్రీనివాసరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ నర్సింగరావు అల్లూరి పుట్టిన గ్రామం పాండ్రంకి సందర్శించారు. ఈ సందర్భంగా నివాళు లర్పించారు. అనంతరం ఆర్ఎస్ డి పి అప్పల నరసింహ రాజుతో కలిసి ప్రజాశక్తి స్పెషల్ ఎడిషన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు పుట్టుక వివరాలు అప్పల నరసింహ రాజు సిపిఎం రాష్ట్ర నాయకులకు వివరించారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పుట్టిన గ్రామాన్ని సందర్శించడం చాలా సంతోషంగా ఉందని ఎంత చరిత్ర గల నాయకుడు పుట్టిన గ్రామంలో సమస్యలతో కొట్టుమిట్టాడుతోందని పాలకులు వాగ్దానాలు చేస్తున్నారే తప్ప నెరవేర్చడం లేదని, పాండ్రంగి గ్రామంలో గోస్తని నది పై బ్రిడ్జి కడతామని హామీ ఇచ్చి 4 సంవత్సరాలు అవుతుందని ఇచ్చిన హామీ ఇంతవరకు నెరవేర్చలేదని వెంటనే గోస్తనీ నది పై బ్రిడ్జి నిర్మించాలని, సిపిఎం పార్టీ గా డిమాండ్ చేస్తున్నాం. ఈ సందర్భంగా రాష్ట్ర సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ నర్సింగ్ రావు మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా దేశం కోసం స్వాతంత్ర ఉద్యమాలు చేసి బ్రిటిష్ సైన్యాన్ని వెళ్లగొట ఎందరో స్వతంత్ర పోరాట యోధులు ని ఈ ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గు నాయుడు, జి కోటేశ్వరావు, రవ్వ నర్సింగ్ రావు, ఎస్. అప్పలనాయుడు, భాగం లక్ష్మి, డి బాబాజీ, నమ్మ నాయుడు, వాళ్ల నాగరాజు, గ్రామ నాయకులు, పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బోరు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ సునీత



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ అనకాపల్లి జోన్ 82 వ వార్డు నర్సింగరావుపేట రజక కాలనీలో శనివారం స్థానిక కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మందపాటి సునీత పూజలు చేసి, బోరు ఏర్పాటు పనులను ప్రారంభించారు. శుక్రవారం ఆమె ఈ ప్రాంతంలో పర్యటిస్తున్న సమయంలో రజక కోలనీ వాసులు బోరు సమస్యను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. జీవీఎంసీ అధికారులతో మాట్లాడారు. సమస్యను ఉన్నతాధికారులకు వివరించారు. బోరు ను మంజూరు చేయించుకుని, పనులను ప్రారంభించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జీవీఎంసీ తాగునీటి విభాగం ఏఈ పీ కేదార్నాథ్, మాజీ కౌన్సిలర్ చవితిన కాంతం, పార్టీ నాయకులు కూంద్రపు సత్తిబాబు, సతీష్ రెడ్డి, చవితిన నూకరాజు, కొన ఉమ, ఈదలపాక శివ, కోటపాడు శివ, పేలూరి కళ్యాణ్, పైనా నాగేశ్వరరావు, ఈదలపాటి శ్రీను, చింతారాంజీ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలు వెంటనే తగ్గించాలనీ టీడీపీ నాయకులు ధర్నా



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఆర్టీసీ బస్ ఛార్జీలు వెంటనే తగ్గించాలనీ టీడీపీ భీమిలి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో స్థానిక చిన్న బజార్ లో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ముందుగా భీమునిపట్నం టీడీపీ కార్యాలయం నుంచి చిప్ప బజార్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ గా వచ్చారు. సిఎం డౌన్ డౌన్ అనే నినాదాలు చేసి పెంచిన బస్సు చార్జీలు వెంటనే తగ్గించాలనీ నినాదాలు చేసారు. అనంతరం రాజబాబు మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు ఎన్నో అవస్థలు పడుతున్నారనీ, ప్రజలకు అన్నింటిలోను బాదుడే బాదుడు మాత్రం కనబడుతోందనీ చెప్పారు. ఒక సంవత్సరం లోనే ఆర్టీసీ బస్సు చార్జీల విపరీతంగా పెరిగి సామాన్య ప్రజల నెత్తిన మరోసారి గుదిబండ మోపారనీ తెలిపారు. . ఆర్టీసీ పెంచిన బస్సు ఛార్జీలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. ఈసారి టీడీపీ అధికారంలోకి రావడం తధ్యమనీ చెప్పారు. ఒక్క అవకాశం అనీ చెప్పి పదవిలోకి వచ్చి పరిపాలన చేతకాక ఈవిధంగా ప్రజల కు అవసరమైన వాటిపై ధరలు ఈవిధంగా పెంచుకుంటూ పోతున్నారనీ చెప్పారు. రాష్ట్ర కార్యదర్శి గంటానూకరాజు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం మూడు నెలల కాల పరిమితిలోనే రెండోసారి డీజిల్ సెస్ పేరుతో భారం మోపుతూ ఆర్టీసి బస్ ఛార్జీలను పెంచడం తీవ్రంగా ఖండిస్తున్నాయని అన్నారు.ఈసారి సామాన్య ప్రజలే కాకుండా ఈ సారి విద్యార్థులు బస్ పాసుల రేట్లను ప్రభుత్వం పెంచడం అన్యాయమని చెప్పారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవితాలుఅతలాకుతలమవుతున్నారనీ తెలిపారు. పెంచిన బస్ ఛార్జీల నిర్ణయాన్ని తక్షణం ఉపసహరించుకోవాలని డిమాండ్ చేసారు. ఒక ప్రక్క ప్రజలు తీవ్రమైన నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సతమతమవుతూ మరోపక్క గ్యాస్ డీజిల్ ,పెట్రోల్ ,నూనెలు ధరలు విపరీతంగా పెరగడం పై ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఆర్టీసీ బస్సు చార్జీలు ఎప్పుడుబడితే అప్పుడు పెంచటం సమంజసం కాదని చెప్పారు. వెంటనే పెంచిన ధరలు తగ్గించాలనీ డిమాండ్ చేసారు.ఇంకా ఈ కార్యక్రమంలో రూరల్ టీడీపీ అధ్యక్షుడు డి.ఎస్.ఎన్ రాజు , తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, గోడి అరుణ,బోయి రమాదేవి, సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, మాజీ జడ్పీటీసీ శరగడ అప్పారావు, కనకల అప్పలనాయుడు, గరికిన కింగ్, పి. యోగి, ఎమ్. సంజీవ్ కుమార్, జి. పోల్లిరాజు, టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


**SOUTH CENTRAL RAILWAY**

Follow us on @SCRailwayIndia. Details of the Tender Notices of S.C. Railway can be seen on our website: www.scr.indianrailways.gov.in

**ఇ-వేలం ప్రకటన నెం. బిజెడ్ఎ-01-2022-23, తేది : 30-06-2022**

PUB/0577

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారు పద్దెనిమిది సంవత్సరముల వయస్సు పైబడిన భారత జాతీయుల నుండి మరియు కంపెనీలు/ఫరమ్‌ల నుండి ఐఆర్ఈపీఎస్ వెబ్సైట్ www.ireps.gov.in ద్వారా 15 పార్కింగ్ స్టాండ్‌లు వివిధ రైల్వే స్టేషన్ల వద్ద కేటాయించుటకు 13 కదిలే ఆస్తులపై లోపలా బయట ప్రకటనలు నిర్వహించుకునేందుకు 57 ఎస్ఎల్ఆర్‌లు జాగా 28 రైళ్లలో కేటాయించేందుకు ఈ ఆక్షన్ కొరకై దరఖాస్తులు ఆహ్వానించుచున్నారు.

ఈ-వేలం ప్రకటన షెడ్యూలు దిగువ ఈయబడినది.

| కాంట్రాక్టు తరహా | వివరము | వేలం నిర్వహించు తేదీ మరియు తెరచు సమయం |
|---|---|---|
| పార్కింగ్ స్టాండ్ కాంట్రాక్ట్‌లు | విజయవాడ, నెల్లూరు, చీరాల, గోదావరి, నర్సాపూర్, వేదాయపాలెం, వేటపాలెం రాజమండ్రి, నిడదవోలు, కాకినాడ టౌన్ మరియు తెనాలి రైల్వేస్టేషన్ల వద్ద వివిధ పార్కింగ్ స్టాండ్ కాంట్రాక్టులు. | 14-07-2022 వద్ద 11:00 గంటలకు |
| పబ్లిసిటీ కాంట్రాక్ట్‌లు (సంచరించు ఆస్తులు) | లోపల మరియు బయట ప్రకటనల హక్కు కాంట్రాక్టు లభించు రైల్వే నెంబర్లు. 12714/12713, 17221/17222, 17215/ 17216, 12795/12796, 17255/17256-12787/12788, 17231/17232, 17247/ 17248, 12775/ 12776, 17225/17226, 17244/17243, 12737/12738 12711/12712, 17211/17212, 12749/12750 | 15-07-2022 వద్ద 14:00 గంటలకు |
| ఎస్ఎల్ఆర్ లీజింగ్ | ట్రైన్ నెం. 17208 (ఎఫ్ఎస్ఎల్ఆర్1, ఆర్ఎస్ఎల్ఆర్1), ట్రైన్ నెం. 17210 (ఎఫ్ఎస్ఎల్ఆర్1, ఎఫ్ఎస్ఎల్ఆర్2), ట్రైన్ నెం. 12709 (ఎఫ్ఎస్ఎల్ఆర్1, ఎఫ్ఎస్ఎల్ఆర్2, ఆర్ఎస్ఎల్ఆర్1), ట్రైన్ నెం. 17225 (ఎఫ్ఎస్ఎల్ఆర్1 ఎఫ్ఎస్ఎల్ఆర్2 ఆర్ఎస్ఎల్ఆర్1) | 15-07-2022 వద్ద 12:00 గంటలకు |
| ఎస్ఎల్ఆర్ లీజింగ్ | ట్రైన్ నెం. 17211 (ఎఫ్ఎస్ఎల్ఆర్1), ట్రైన్ నెం. 17221 (ఎఫ్ఎస్ఎల్ఆర్1), ట్రైన్ నెం. 17206 (ఎఫ్ఎస్ఎల్ఆర్1, ఆర్ఎస్ఎల్ఆర్1) ట్రైన్ నెం. 12787 (ఎఫ్ఎస్ఎల్ఆర్1, ఆర్ఎస్ఎల్ఆర్1), ట్రైన్ నెం. 17231 (ఎఫ్ఎస్ఎల్ఆర్1, ఆర్ఎస్ఎల్ఆర్1), ట్రైన్ నెం. 12743 (ఎఫ్ఎస్ఎల్ఆర్1), ట్రైన్ నెం. 12744 (ఎఫ్ఎస్ఎల్ఆర్1), | 19-07-2022 వద్ద 11:00 గంటలు |
| ఎస్ఎల్ఆర్ లీజింగ్ | ట్రైన్ నెం. 17219 (ఎఫ్ఎస్ఎల్ఆర్1, ఆర్ఎస్ఎల్ఆర్1), ట్రైన్ నెం. 12711 (ఎఫ్ఎస్ఎల్ఆర్2, ఆర్ఎస్ఎల్ఆర్1), ట్రైన్ నెం. 12713 (ఎఫ్ఎస్ఎల్ఆర్1, (ఎఫ్ఎస్ఎల్ఆర్2, ఆర్ఎస్ఎల్ఆర్1), ట్రైన్ నెం. 12718 (ఎఫ్ఎస్ఎల్ఆర్1, ఎఫ్ఎస్ఎల్ఆర్2), ట్రైన్ నెం. 12749 (ఎఫ్ఎస్ఎల్ఆర్1, ఆర్ఎస్ఎల్ఆర్1), ట్రైన్ నెం. 12775 (ఎఫ్ఎస్ఎల్ఆర్1), | 20-07-2022 వద్ద 11:00 గంటలు |
| ఎస్ఎల్ఆర్ లీజింగ్ | ట్రైన్ నెం. 17215 (ఎఫ్ఎస్ఎల్ఆర్1), ట్రైన్ నెం. 12755 (ఎఫ్ఎస్ఎల్ఆర్1, ఎఫ్ఎస్ఎల్ఆర్2, ఆర్ఎస్ఎల్ఆర్1), ట్రైన్ నెం. 17247 (ఎఫ్ఎస్ఎల్ఆర్1, ఎఫ్ఎస్ఎల్ఆర్2, ఆర్ఎస్ఎల్ఆర్1), ట్రైన్ నెం. 17255 (ఎఫ్ఎస్ఎల్ఆర్1, (ఎఫ్ఎస్ఎల్ఆర్2, ఆర్ఎస్ఎల్ఆర్1), ట్రైన్ నెం. 17644 (ఎఫ్ఎస్ఎల్ఆర్1, ఎఫ్ఎస్ఎల్ఆర్2, ఆర్ఎస్ఎల్ఆర్1) | 21-07-2022 వద్ద 11:00 గంటలకు |
| ఎస్ఎల్ఆర్ లీజింగ్ | ట్రైన్ నెం. 17330 (ఎఫ్ఎస్ఎల్ఆర్1, ఎఫ్ఎస్ఎల్ఆర్2, ఆర్ఎస్ఎల్ఆర్1), ట్రైన్ నెం. 17250 (ఎఫ్ఎస్ఎల్ఆర్1, ఎఫ్ఎస్ఎల్ఆర్2, ఆర్ఎస్ఎల్ఆర్1), ట్రైన్ నెం. 12795 (ఎఫ్ఎస్ఎల్ఆర్1), ట్రైన్ నెం. 12078 (ఎఫ్ఎస్ఎల్ఆర్1), ట్రైన్ నెం. 17282 (ఎఫ్ఎస్ఎల్ఆర్1), ఎఫ్ఎస్ఎల్ఆర్2, ఆర్ఎస్ఎల్ఆర్1), ట్రైన్ నెం. 22702 (ఎఫ్ఎస్ఎల్ఆర్1) | 22-07-2022 వద్ద 11:00 గంటలు |

1. ఈ-వేలం యందు పాల్గొను కాంట్రాక్టరు డిజిటల్ సిగ్నేచర్ పొందుటను బాధ్యతగా స్వీకరించవలెను.
2. పాటదారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు కరెంటు ఖాతా కల్గియుండి దానిని ఐఆర్ఈపీఎస్ మాడ్యూల్ నందలి ఈ-ఆక్షన్ లీజింగ్‌తో అనుసంధానం చేయవలెను.
3. ఈ-వేలం యందు పాల్గొనుట కొరకు వన్‌టైమ్ ఆన్‌లైన్ సెల్ఫ్ రిజిస్ట్రేషన్ విధిగా చేసుకొనవలెను మరియు భారతీయ రైల్వేల యొక్క ఏ డివిజన్ యందైనా ఏ వేలం నందైనా పాల్గొనుట కొరకు భౌగోళిక ఆటంకములు ఉండవు.
4. ఐఆర్ఈపీఎస్ దరఖాస్తు యందు (www.ireps.gov.in) ఈ-లీజింగ్ మాడ్యూల్ లభించును మరియు అందు ఈ-ఆక్షన్ తేదీలు మరియు టైమ్ స్లాట్‌లు పొందుపరచబడినవి.

దయచేసి ఈ విషయమును గమనించి తదనుగుణంగా వేలం యందు పాల్గొనవలెను.

ఈ-వేలం సందర్భంగా ఐఆర్ఈపీఎస్ పోర్టల్ యందు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినను రైల్వే యాజమాన్యం అందుకు బాధ్యత వహించదు. పాటదారులు ఐఆర్ఈపీఎస్ దరఖాస్తు (www.ireps.gov.in) యొక్క హోం పేజీ యందు ఎడమ వైపున గల నేవిగేషన్ బార్ ద్వారా లభించు లెర్నింగ్ సెంటర్ లింక్ యందు ఉన్న యూజర్ మ్యాన్యువల్ చదివి విషయము తెలుసుకొనవలసిందిగా సూచించడమైనది.

A0798 ఎస్ఆర్.డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ.


## అప్పికొండ అప్పలనాయుడును పరామర్శించిన కోరాడ రాజబాబు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి నియోజకవర్గం చిన్న బజార్లో అనారోగ్యంతో బాధపడుతున్న వైసీపీ నాయకుడు అప్పికొండ అప్పలనాయుడు ను వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన టి. డి. పి. భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరాడ రాజబాబు వారితోపాటు మూడో డివిజన్ అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు విశాఖపట్నం రైతు ప్రధాన కార్యదర్శి మరియు భీమిలి రూరల్ మండల అధ్యక్షులు డి ఏ ఎన్ రాజు ,గరికిన ఎల్లయ్య (కింగ్) మూడో డివిజన్ నాయకులు కనకల అప్పలనాయుడు మారోజి సంజీవ్ కుమార్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## రోటరీ క్లబ్ అధ్వర్యంలో రక్తదాన శిబిరం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక ఆర్టిసి కాంప్లెక్స్ వద్ద ఉన్న శ్రీ సత్య సాయి మందిరంలో శనివారం రోటరీ బ్లడ్ బ్యాంక్ విశాఖ వారి సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. రోటరీ క్లబ్ వాసవి క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్, వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్యాంసుందర్, ఎస్ త్రినాధరావు, పి ప్రవీణ్ కుమార్, పి రాజేష్ నాయుడు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 4వ,పాడేరు మండల మహాసభ



పాడేరు, (విశాఖ సమాచారమ్): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పాడేరు నాలుగవ మండల మహాసభ శనివారం పాడేరు సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు . ఈ సమావేశానికి జల్లి రాజబాబు అధ్యక్షతన జరిగింది. సిపిఐ పార్టీ జిల్లా సమితి కన్వీనర్ పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ : కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి, ఈ ప్రాంతంలో పార్టీ నిర్మాణానికి, అదేవిధంగా ప్రజాసంఘాల నిర్మాణానికి , పార్టీ కార్యకర్తలుగా ముందుకు దూసుకుపోవాలని , అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల ముందు తీసుకెళ్లవలసిన అవసరం ఉందని, ప్రజా సమస్యలపై పోరాటాలకు అందరూ సిద్ధం కావాలని వారు పిలుపునివ్వడం జరిగింది. ఈ రాష్ట్రంలో వైసిపి ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు గ్రామస్థాయిలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, పథకాలు పేరుతో ప్రజలకు మోసగిస్తున్నారని, ప్రభుత్వం పై ప్రశ్నించిన వారిపై దాడులు దౌర్జన్యం తో ఉక్కు పాదం మోపుతున్నారని వీటన్నిటిపై ప్రజల దగ్గర ప్రతి కార్యకర్త ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసే అక్రమాలపై ప్రజలకు నేరుగా చేరేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని ,అదేవిధంగా రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పే టైం ఆసన్నమైందని వారన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**

పాడేరు మండల కార్యదర్శిగా 2వ, సారీ ఏకగ్రీవంగా ఎన్నికైన లికుడ రాధాకృష్ణ కార్యవర్గ సభ్యులుగా జల్లి రాజుబాబు దీసరి విమలమ్మ సమితి సభ్యులుగా ముప్వల లక్ష్మణరావు, ఎస్ వరలక్ష్మి, జి మారుతికుమార్, జి ఉదయ్ కుమార్, సోమరాజు 9 మంది సభ్యులతో ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో బి రాజగోపాల్, కే చంటిబాబు, ఏం మహేష్ బాబు, దేవరాజు, కనక, లత వీరితోపాటు పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### వినియోగదారులకు మరియు విక్రేతలను ఒకే తరహాలో ఆకట్టుకుంటూ విజయవంతంగా ఓ సంవత్సరం పూర్తి చేసుకున్న షాప్సీ

బెంగళూరు, (విశాఖ సమాచారమ్): ఫ్లిప్‌కార్ట్ యొక్క సోషల్ కామర్స్ ప్లాట్‌ఫామ్ షాప్సీ నేడు భారతదేశంలో ఒక సంవత్సరం పూర్తి చేసుకుంది. జూలై 2021లో తమ కార్యకలాపాలను భారతదేశంలో ప్రారంభించింది షాప్సీ. కరోనా మహమ్మారి తీసుకువచ్చిన అనిశ్చితి పరిస్థితి వేళ ఎంతోమంది చిరు వ్యాపార యజయానులకు ఆవాసంగా షాప్సీ నిలిచింది. అదే సమయంలో భారతదేశంలో సామాజిక వాణి జ్యానికి సైతం మార్గం వేసింది. నేడు లక్షలాది మంది భారతీయులు షాప్సీపై తమ ఆర్డర్లను చేస్తున్నారు. ఈ ప్లాట్‌ఫామ్ తమ విజయాన్ని తమ వైవిధ్యమైన విక్రేతలు మరియు వృద్ధి చెందుతున్న వినియోగదారుల సంఖ్యతో వేడుక చేస్తుంది.

స్థానిక వ్యాపారవేత్తలు ఈ ప్లాట్ ఫామ్‌పైకి రావడాన్ని అత్యంత సులభతరంగా షాప్సీ మార్చడంతో పాటుగా భారతదేశ వ్యాప్తంగా వ్యవస్థాపక స్ఫూర్తిని వేడుక చేస్తుంది. నేడు, షాప్సీకి 2.5 లక్షల మంది విక్రేతలు ఉన్నారు. ఈ ప్లాట్‌ఫామ్‌పై ఫ్యాషన్ , బ్యూటీ, హెూమ్, మొబైల్ మరియు మరెన్నో విభాగాలలో 150 మిలియన్ ఉత్పత్తులు ఉన్నాయి. ఇది ఫ్లిప్‌కార్ట్ యొక్క సుప్రసిద్ధ నెట్‌వర్క్ మరియు సాంకేతిక సామర్ధ్యంలపై ఆధారపడి ఉంటుంది. అత్యున్నత స్థాయి విశ్వసనీయతపై షాప్సీ ఆధారపడి ఉండటంతో పాటుగా తాము కార్యకలాపాలు నిర్వహిస్తోన్న ప్రతి చిన్న నగరం, పట్టణంకు చేరుకుంటుంది. 2022లో శక్తివంతమైన వృద్ధికి తోడ్పడుతూ,షాప్సీ స్థిరమైన వేగంతో వృద్ధి చెందుతుంది మరియు గత ఆరు నెలల్లో ఇది 2.7 రెట్లు వృద్ధిని యూనిట్ల విక్రయాల పరంగా నమోదు చేసింది మరియు నెలవారీ నూతన వినియోగదారుల వృద్ధి పరంగా నాలుగు రెట్ల వృద్ధిని నమోదు చేసింది. భారతదేశ వ్యాప్తంగా ఈ-కామర్స్ ను ప్రజాస్వామ్యీకరించడానికి కట్టుబడి ఉంది.

# హాకీ క్రీడాకారిణి భవాని అనకాపల్లి జిల్లాకే గర్వకారణం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): భారత జూనియర్ ఉమన్ హాకీ జట్టుకు ఎంపికైన మడుగుల భవాని అనకాపల్లి జిల్లాకే గర్వకారణమని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అమెను అభినందించారు. శనివారం ఎలమంచిలి కి చెందిన హాకీ క్రీడాకారిణి భవాని కలెక్టర్ కార్యాలయంలో ఆయనను కలిసారు. జాతీయ క్రీడయిన హాకీ ఆటకు సమైఖ్య ఆంధ్ర ప్రదేశ్ లోనే ఎలమంచిలి పట్టణం పుట్టినిల్లని, ఆమె జాతీయ జట్టుకు ఎంపికై ఎలమంచిలి పేరు అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లారని చెప్పారు. ఈ విజయం వెనుక భవాని పట్టుదల, కఠోర పరిశ్రమ ఉన్నాయన్నారు. యువ క్రీడాకారులు అందరూ భవానీని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెకు రు. 15వేలు విలువ చేసే హాకీ స్టిక్ ను బహుకరించారు. అమె హాకీ ప్రస్థానాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. భవాని 6వ తరగతి లో హాకీ ఆటను యలమంచిలి కాలేజీ గ్రౌండ్ లో సీనియర్స్ ద్వారా నేర్చుకొని 2014 లో అనంతపురం జిల్లా ధర్మవరం లోని ఆర్ డి టి అకాడమీ కి ఎంపిక అయ్యారు. ఆంధ్రప్రదేశ్ హాకీ జట్టు తరుపున సబ్ జూనియర్, జూనియర్, సీనియర్స్ కేటగిరీ లలో ఎన్నో జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నారు. ఢిల్లీ లోని నేషనల్ హాకీ అకాడమీ కు ఎంపికై కఠోర శిక్షణ తో భారత జూనియర్ ఉమెన్ హాకీ జట్టుకు ఎంపికై ఎలమంచిలి నుండి అంతర్జాతీయ స్థాయికు వెళ్లిన విషయాన్ని కలెక్టర్ కు తెలిపారు. ఆమెతో పాటు కలెక్టర్ ని కలిసిన ఆమె తల్లిదండ్రులు, లెజండరీ హాకీ క్లబ్ చైర్మన్ ఆడారి వీరునాయుడు, ప్రెసిడెంట్ నరసింహారావు, ఎలమంచిలి హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సాయిరాం, సీనియర్ క్రీడాకారులు మహేష్ శివ రూపేష్ లు ఎలమంచిలి హాకీ గురించి వివరించి అకాడమీ ఏర్పాటు ఆవశ్యకత గురించి చెప్పారు. ఈ విషయమై తమ వంతు సహాయాన్ని ప్రయత్నాన్ని చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి భవాని కి సహాయం చేసేందుకు ప్రయత్నం చేస్తామన్నారు.

# ప్రధాన గెడ్డ ఆధునీకరణకై మేయర్‌కు వినతి



గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 65 వ వార్డులోని అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు శనివారం మేయర్ గొలగాని హరివెంకట కుమారి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ మేరకు ఆమెను కలిసి ఆయా సమస్యలు వివరించారు.వార్డులోని సంజీవిగిరి కోలనీ, బాపూజీ కోలనీ, ప్రియదర్శిని కోలనీ, కె.ఎల్.రావు నగర్, వికాస్ నగర్ ప్రాంతాలను కలుపుకొని వెళ్ళే ప్రధాన గెడ్డ (పెద్ద కాలువ) పూర్తిగా శిధిలావస్థకు చేరుకొందని వివరించారు.కాలువలో పూడిక పేరుకుపోయి కాలువకు ఇరువైపులా చెత్తా చెదారం స్థంభించిపోయి పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని,గెడ్డను ఆధునీకరిస్తే తప్పా సమస్యకు పరిష్కారం లభించిందని పేర్కొన్నారు.ఇప్పటికే వర్షాలు పడుతుండడంతో గెడ్డ నీరంతా ఇల్లలపైకి వస్తుందని,దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మేయర్ కు తెలిపారు.ఈ సమస్యను మేజర్ సమస్యగా భావించి గెడ్డ ఆధునీకరణకై నిధులు మంజూరు చేసి త్వరితగతిన పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేసారు.దీనిపై మేయర్ స్పందిస్తూ అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మరో కార్పొరేటర్ ఉరుకూటి చందు ఉన్నారు.

VEDA VIGNANA DIVAS

సప్తఋషీ ఛారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జరుగుచున్న వేద దినోత్సవం ఈ సంవత్సరం కూడా 04.07.2022 న ఇటీవల మూడు కేంద్రపాలిత ప్రాంతాలుగా మార్చబడిన జమ్మూ & కాశ్మీర్‌లోని చేయదలిచారు. 108 మంది చతుర్వేద పండితులచే చతుర్వేదపారాయణ, దుర్గాసూక్తపారాయణ చేయదలిచారు



కావున వదాన్యులయిన దాతలు తమ శక్తిమేరకూ యధోచితంగా తమ భూరి విరాళాన్ని అందజేయగలరు

Contact Details

M MADHAV SARMA
(FOUNDER&CHAIRMAN)
PH: +91 9492341294

Account details

Saptarushi Charitable Trust
A/C. No.31034845473
IFSC : SBIN0002716.

Website: saptarushi.in E-mail ID: saptarushi.vedam@gmail.com

జనహిత మ్యాట్రిమోనీ

బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక

3-7-2022 (ఆదివారం)
మధ్యాహ్నం 2 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు

వేదిక: జనహిత ట్రస్ట్ కార్యాలయము
9-3-16, పిఠాపురం కోలని, ఆటోమోటివ్ సిగ్నల్ ప్రక్కన,
మద్దిలపాలెం, విశాఖపట్నం- 530003
విశాఖ సమాచారమ్ దినపత్రిక ప్రాంగణం

బ్రాహ్మణ వధూవరులకు శాస్త్రీయ, ఆధునిక పద్దతులలో సంబంధముల కొరకు వెంటనే సంప్రదించండి.

శ్రీ కె.వి.శర్మ: 8074541283, 7075408286
శ్రీమతి విశాలాక్షి: 7382962196
కాకినాడ: శ్రీ కె.బి.రామారావు: 9949413661

రిజిస్ట్రేషన్
రూ.1000/- మాత్రమే

5 సం॥లలో
1200 వివాహాల రికార్డ్
సృష్టించిన ఏకైక వివాహ వేదిక

సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు
హైదరాబాద్, బెంగుళూరు, పూనే, ఢిల్లీ, చెన్నై మరియు విశాఖపట్నంలలో పనిచేయుచున్న సుమారు 150 మంది వధువులు, 200 మంది వరులకు సంబంధించిన వివరములు కలవు.

బ్యాంకు మరియు ప్రభుత్వ ఉద్యోగులు
బెంగుళూరు, చెన్నై మరియు విశాఖపట్నంలలో పనిచేయుచున్న వధువులు, వరులకు సంబంధించిన వివరములు కలవు.

పురోహితులు
దేవాదాయ ధర్మాదాయ శాఖలో ప్రభుత్వ పురోహితులుగా ఉద్యోగములు చేయుచున్న వరులు, పౌరోహిత్యం ద్వారా సంతృప్తికరమైన ఆదాయం పొందుతున్న వరులు, సంతృప్తికరమైన సంపద కలిగి, పాండిత్యంతో ఖ్యాతితో బాటు ఆర్జనను కూడా ఘనంగా కలిగిన వరులు, ప్రఖ్యాత పండితుల కుమారులై యుండి సొంత దేవాలయములు కలిగిన వరులు కలరు. పురోహితులకు, అర్చకులకు మాత్రమే తమ కుమార్తెలను ఇవ్వగోరు పురోహిత తల్లిదండ్రుల వివరముల కొరకు సంప్రదించండి.

వ్యాపారులు మరియు ప్రైవేట్ ఉద్యోగులు
స్వయం ఉపాధి పథకముల ద్వారాను, కుటుంబ పరమైన వ్యాపారముల ద్వారాను లాభదాయకమైన ఆర్జన కలిగి, అన్ని రకములుగా సంపదలు కలిగిన వరులు, తమ ప్రతిభాపాటవాలతో వివిధ ప్రైవేట్ సంస్థలలో మేనేజర్లుగాను, అకౌంటెంట్లుగాను, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లుగాను, పాత్రికేయులు గాను, పనిచేయుచూ తమను తాము సమర్ధవంతమైన ఆదాయపరులుగా చూపుచున్న ప్రతిభావంతులైన వరులు కలరు.

వ్యాపారులు మరియు ప్రైవేట్ ఉద్యోగులు
స్వయం ఉపాధి పథకముల ద్వారాను, కుటుంబ పరమైన వ్యాపారముల ద్వారాను లాభదాయకమైన ఆర్జన కలిగి, అన్ని రకములుగా సంపదలు కలిగిన వరులు, తమ ప్రతిభాపాటవాలతో వివిధ ప్రైవేట్ సంస్థలలో మేనేజర్లుగాను, అకౌంటెంట్లుగాను, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లుగాను, పాత్రికేయులు గాను, పనిచేయుచూ తమను తాము సమర్ధవంతమైన ఆదాయపరులుగా చూపుచున్న ప్రతిభావంతులైన వరులు కలరు.

న్యాయవాదులు, వైద్యులు, ఇంజనీర్లు, ఆడిటర్లు
సమాజంలో కీలకమైన వృత్తి మేధావులుగా పేరుగాంచిన న్యాయవాదులు, వైద్యులు, ఇంజనీర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు వరులుగా కోరువారు సంప్రదించండి.

మూగ, బధిరులు
విధి వశాత్తు బధిరులు, మూగ, అంధత్వం కలిగినను, వైకల్యాలను జయించి తమ ప్రతిభతో ప్రభుత్వ ఉద్యోగములు పొంది స్థిరమైన ఆదాయంతోను, పవిత్రమైన హృదయంతోను వివాహముల కొరకు ఎదురుచూస్తున్న నిత్య సంతోష వరుల కొరకు సంప్రదించండి.

విదేశీ సంబంధములు
అమెరికా, ఆస్ట్రేలియా, దుబాయ్ దేశాలలో తమ ప్రతిభతో అత్యధిక ఆదాయం పొందుతున్న ఆంధ్ర బ్రాహ్మణ వరుల కొరకు సంప్రదించండి.

వితంతువులు
దురదృష్టవశాత్తు శాపగ్రస్తులై చిన్న వయస్సులోనే వితంతువులైన సంతానం లేని, సంతానం కలిగిన యువతులు, ఏ బాదరబందీ లేకుండా పిల్లలను పెళ్లిళ్లు చేసి పంపిన ఆరోగ్యవంతులైన నడి వయస్సు వితంతువులను పునర్వివాహం చేసుకొనకలిగిన ధీరోదాత్తులైన వారు సంప్రదించండి.

విడాకులు పొందిన వారు
జాతక రీత్యా అసమానతలు మరియు దోషపూరిత ముహూర్తముల కారణంగాను, ఇతరత్రా కారణములతోను వైవాహిక జీవితం కొద్ది కాలానికే ముగించి, చట్టబద్ధంగా విడాకులు పొంది పునర్వివాహం కొరకు ఎదురుచూస్తున్న సంతానం లేని, సంతానం కలిగిన వధువుల కొరకు సంప్రదించండి.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.